بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 4

సంచిక 43

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**24 అక్టోబర్ 2019, 24 సఫర్ 1441, హి.ఖ, 24 ఇఖా 1398, హి.శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

## పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు

وَمَا مُحَمَّدٌ اِلَّا رَسُوۡلٌ ۚ
قَدۡ خَلَتۡ مِنۡ قَبۡلِہِ الرُّسُلُ ؕ
اَفَا۠ئِنۡ مَّاتَ اَوۡ قُتِلَ
انۡقَلَبۡتُمۡ عَلٰۤی اَعۡقَابِکُمۡ

" ముహమ్మద్ కేవలం ఒక ప్రవక్త, నిశ్చయముగా ప్రవక్తలందరు అతని కంటే పూర్వమే మరణించిరి. అతడు మరణించినను లేక నిహతుడైనను మీరు మీ కాలికి బుద్ధి చెప్పి వెనకకు మరలుదురా?" (ఆలే ఇమ్రాన్: 145)

ఒకవైపు శత్రువులు ఇస్లాంను అంతమొందించుటకు తమ పూర్తి శక్తులను ఉపయోగించినప్పుడు, ఉపయోగిస్తున్నప్పుడు ఇస్లాం స్థిరముగా ఉండడం కష్టతరమే అవుతుంది. ఇస్లాంపై ఏదో ఒక విధముగా దాడి చేయుటకు ప్రణాళిక రూపొందించని సంవత్సరమే లేదంటే అతిశయోక్తి కాదు. ఒకవేళ ఏదైన నూతన అవిష్కరణ జరిగినచో దానిని ఎరవేసి ఇస్లాంపై దాడి చేసేవారు.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

నేటి కాలపు పరిస్థితులు మరియు సంస్కర్త ఆవశ్యకత:–

మనం జీవిస్తున్నటు వంటి నేటి కాలంలో విశ్వాస శక్తులు మరణించి వాటి స్థానంలో అవిశ్వాసము, అశాంతి చోటు చేసుకున్నాయి. ఒకవైపు ప్రజా సమస్యలు, మరోవైపు ప్రార్థనలు గలవు. మొత్తానికి అన్నింటిలో అవిశ్వాసము చోటు చేసుకున్నది. కేవలం ఈ కష్టాలు, ఈ సమస్యలే ఉన్నచో అంతగా భయపడవలసిన అవసరం ఏమి ఉండేది కాదు. కాని ఈ సమస్యలే కాకుండా అతి భయంకరమైన మరోక సమస్య కూడ గలదు. ఆ సమస్యను గూర్చి నేను పదే పదే మీకు గుర్తుచేయడం జరిగింది. ఇస్లాం తత్వమును గ్రహించిన వారికి, గ్రహించని వారికి ఇరువురికి ఇదొక విష పదార్థం వంటిది. ఇందుకు కారణం అర్థరహిత తత్వజ్ఞానులు, శాస్త్రవేత్తలు. వీరివలనే ఇస్లాంపై ముస్లింపై ఈ కష్టాలు వస్తున్నాయి. ఉలమాలు ఈ సమస్యవైపు ఎలాంటి శ్రద్ధ చూపడం లేదు. ఈ సమస్యపై శ్రద్ధ చూపుటకు వారికి పరస్పర విభేధాలు, అంతర్గత కలహాలు, ఒకరు మరొకరిపై అవిశ్వాస ఫత్వాలు జారి చేసుకోవడం వంటి వాటి నుండే సమయం దొరకడం లేదు. దైవభీతి గలవారు ఏకాంతంలో ప్రార్థనలు చేస్తూ దుఆలు చేసినను కొంతమేరకైన ఉపశమనం లభించేది. కాని వారు కూడ పండితులు, శిష్యులు అనే తగాధలలోనే పడి యున్నారు. నిజమైన సూఫియిజం స్థానంలో ఖుర్‌ఆన్ మరియు సున్నత్‌ల ఆనవాళ్ళు కూడ కనిపించని విధమైన ఆచార వ్యవహారాలు చోటు చేసుకున్నవి. మొత్తానికి ఇస్లాం నలువైపుల నుండి కల్పిత విపత్తులకు, ఉపద్రవాలకు గురిఅవుచున్నది. కావున నేటి కాలంలో అవతరించ వలసిన సంస్కర్త కర్త, మార్గదర్శకుడికి చెందిన సంకేతాలు, సూచనలు అన్ని పూర్తి స్థాయికి చేరుకున్నవి. ప్రతి వ్యక్తి ఒక నూతన ధర్మ సిద్ధాతమును కల్గి యున్నాడు. వీటన్నింటిని పరిశీలించినచో ఇస్లాం ధర్మము కనుమరుగు అవుటకు సిద్ధముగా ఉన్నదని చెప్పవచ్చును. వైద్యులు, డాక్టర్లు గత్తర వ్యాధిగ్రస్తుదుని చూసినప్పుడు అతని శరీరం చల్లగా మంచు వలే ఉన్నచో అతడిని నిర్జీవుడిగా భావించి వైద్యం సాధ్యం కాదని సమాధానమిస్తుంటారు. పరిస్థితులను, సూచనలను చూసిన తరువాత డాక్టర్లు కూడ అప నమ్మకాన్ని వ్యక్త పరుస్తుంటారు. నేడు ఇస్లాం పరిస్థితి కూడ అలాగే ఉంది. ఇస్లాం కనుమరుగు అవుటకు చివరి అంచుల వరకు చేరుకున్నదనుటలో ఎలాంటి సందేహం లేకుండెను. కాని అవి కూడ మానవుని ఆలోచనల ఫలితమే అని లేదా అతని కర్మల ఫలములని భావించినచో ఆ కష్టాలు , బాధల సమయంలో నలువైపుల నుండి ఒత్తిడి పెరిగినప్పుడు అతని అంతర్గత స్థితులు దాంభికత వలన బలహీన పడును. ఇలాంటి పరిస్థితులలో ఒకవైపు శత్రువులు ఇస్లాంను అంతమొందించుటకు తమ పూర్తి శక్తులను ఉపయోగించినప్పుడు, ఉపయోగిస్తున్నప్పుడు ఇస్లాం స్థిరముగా ఉండడం కష్టతరమే అవుతుంది. ఇస్లాంపై ఏదో ఒక విధముగా దాడి చేయుటకు ప్రణాళిక రూపొందించని సంవత్సరమే లేదంటే అతిశయోక్తి కాదు. ఒకవేళ ఏదైన నూతన అవిష్కరణ జరిగినచో దానిని ఎరవేసి ఇస్లాంపై దాడి చేసేవారు.

నేటి అభివృద్ధి కూడ ఇస్లాం అద్భుతాలలో ఒక అద్భుతం:–

మొత్తానికి ఇలాంటి సమయంలో శత్రవులందరు ఏకమై ఒకేసారి ముసల్మానులందరిని అంతం చేయుటకు పూనుకునేవారు. కాని అల్లాహ్ తాలా శక్తి వంతమైన హస్తము ఇస్లాంను కాపాడింది. ఇస్లాం ఔనత్యానికి ఇది కూడ ఒక నిదర్శనం. నేటి అభివృద్ధి కూడ ఇస్లాం అద్భుతాలలో ఒక అద్భుతముగానే చెప్పుకోవచ్చును. శత్రువులు తమ శక్తి సామర్థ్యములను , ధన ప్రాణాలను అర్పించి ఇస్లాంను అంతమొందించుటకు ప్రయత్నించినను అల్లాహ్ తాలా తన వాగ్దానము ప్రకారం ఇన్నా నహ్ను నజ్జల్నా జ్జిక్‌రా వ ఇన్నా లహు లహాఫిజూన్ (హజర్ :10) అనగా అల్లాహ్ తాలాయే స్వయముగా స్వాభావిక లక్షణాలను గుర్తుచేయును. ఆపదల సమయంలో వాటిని కాపాడును. ఇస్లాం పడవ ఆపదలో చిక్కుకున్నది. ఫాద్రీలు దాడులు చేశారు. వారు కోట్ల రూపాయలను ఖర్చుచేసి రకరకాల మార్గాల ద్వారా, ఆశలు చూపుతూ, వాగ్దానాలు చేస్తూ చివరికి శరీరక సు:ఖాలను అందించు భోగభాగ్యాలను సమకూర్చి ప్రజలను ఇస్లాం నుండి దూరం చేయుటకు ప్రయత్నించారు. మరోవైపు ఇస్లాం సిద్ధాంతాలకు తలవంపులు కల్పించారు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 83-84, ప్రచురణ 2018, ఖాదియాన్)

### 125వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 125వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్పించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

( గత సంచిక తరువాత).

మరల వారు (స.అ.సం) తమ అనుచరులకు కోపమును తగ్గించుకొని ఉన్నతమైన లక్షణాలను చూపించవలెయునని బోధనలు మరియు ఉపదేశములు ఇచ్చిన విధానమును గూర్చి ఒక ప్రత్యేకమైన ఉల్లేఖనం గలదు. ఒక వ్యక్తి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమక్షంలో హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తాలా అనుహు ను దుర్భషలాడుచుండెను. హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తాలా నిశబ్దంగా ఉండిరి. మరియు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ముసి ముసి నవ్వులు నవ్వుతు ఆ వ్యక్తి మాటలను వినుచుండెను. కొద్ది సేపటికి ఆ వ్యక్తి దౌర్జన్యం హద్దులు మీరడంతో హజ్రత్ అబూబకర్ రజిమల్లాహ్ తాలా కూడ అతనికి సమాధానంగా కొన్ని కఠినమైన పదాలు వాడడం జరిగినది. ఆ చర్య వలన ఆc హజ్రత్ సల్లల్లాహుల అలైహి వసల్లం గారి ముఖంలో అయిష్టత ఏర్పడినది. వారు (స.అ.సం) అచటి నుండి వెళ్ళిపోయిరి. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్హు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదిలో ఉపస్థితులై ఆ వ్యక్తి మీ సమక్షంలో నన్ను దుర్భషలాడు చున్నప్పుడు మీరు అచటే కూర్చోనియున్నారు. కాని నేను అతని మాటలకు సమాధనంగా కొన్ని పధాలు ఉపయోగించడంతో మీరు కోపము చెందుచు అచటి నుండి విచ్చేసిరి అని విన్నవించుకోగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా సమాధనం ఇచ్చిరి. అతను దుర్భషలాడు తున్నప్పుడు నీవు నిశబ్దంగా ఉన్నప్పుడు అల్లాహ్ తాలా యెక్క దేవదూత నీవైపు నుండి సమాధానం ఇచ్చుచుండెను, కాని ఎప్పుడైతే నీవు సమాధానం ఇవ్వడం ప్రారంభించితివో అప్పుడు ఆ దేవదూత అచటి నుండి వెళ్ళిపోయను. అచటకు షైతాన్ వచ్చెను.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి3, పుట: 543-547 , ఉల్లేఖులు అబిహురైరత హదీస్ నం 9622, ప్రచురణ బేయిరూత్1998)

ఆ సంఘటన తదుపరి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అచట ఉండుట శ్రేయస్కరం కాదనునది బహిర్గతమవు చున్నది.

ఈ విధముగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు అనుచరులకు క్రమశిక్షణ నేర్పించిరి. వారి న్యాయమైన కోపాన్ని కూడ దయాగుణంగా మార్చివేసిరి. అంతేగాకుండా వారికి ఉపకారవంతమైన నడవడికను అలవర్చిరి.

ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నడవడికను గూర్చి హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అనుహ్ ఈ విధముగా తెల్పిరి: హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఏనాడు కూడ తమ వ్యక్తిగతం వలన తమపై జరగిన దౌర్జన్యాలకు ప్రతీకారం తీర్చుకోలేదు.

( సహీ బుఖారి కితాబుల్ మనాఖిబ్ బాబ్ సిఫతు న్నబి (స.అ.సం) హదీస్ నం 3560)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు: "దేవుని ప్రియమైనవారిని చాలా దారుణంగా దుర్భాషలాడేవారు, చాలా దారుణంగా హింసించ సాగారు, అయిన కూడ చివరికి వారికి ఆరిజ్ అనిల్ జాహీలిన్( అల్ ఆరాఫ్: 200) అనే భిరుదుయే లభించినది. స్వయంగా మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారిని కూడ హింసించిరి, దుర్భాషలాడిరి, హేళనచేసిరి, కాని ఆ సద్గుణాల అస్థిత్వం అందుకు ప్రతి చర్యగా ఏమి చేసెను? వారి కోసం దు:ఆ చేసెను, ఎందుకనగా మూర్ఖులతో దూరం ఉన్నచో నీ గౌరవాన్ని, మరియు నీ ప్రాణాలను కాపాడుతానని, తిరుగుబోతులెవరు నీ పై దాడి చేయకుండ రక్షించుతానని అల్లాహ్ తాలా వాగ్దానం చేసినాడు. చివరికి అదే జరిగినది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వ్యతిరేకులెవరు వారిలో ఎలాంటి లోపాన్ని చూపించలేక పోయారు. చివరికి వ్యతిరేకులే స్వయంగా హీనించబడి హుజూర్ గారి పాధాల వద్ద చేరిరి,లేదా హుజూర్ గారి కళ్ళ ఎదుటయే మరణించిరి. (మల్ఫూజాత్ సంపుటి1,పుట103)

ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుల నడవడికను గూర్చిన ఒక ఉదా॥ ను మీకు తెల్పుదును. డా॥ మార్టిన్ క్లర్క్ మరణపు కేసులో మౌల్వి ముహమ్మద్ హుస్సేను బటాల్వి క్రైస్తవుల తరపున సాక్ష్యం చెప్పుటకు కోర్టుకు వచ్చెను. ఆ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి న్యాయవాది మౌల్వి ఫజల్ దీన్ గారు అహ్మదీయేతరులు అయినప్పటికి మంచి స్వభావం గలవారు. వారు మౌల్వి ముహ్మద్ హుస్సేను బటాల్వి గారి సాక్ష్యమును బలహీన పర్చుటకు కోర్టులో హేళనప్రదమైన అతని వంశంపారంపర్య విషయాలను ప్రశ్నించసాగిరి. దాంతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వకీల్ గారిని వెంటనే అడ్డుకొనుచు నేను మౌల్వి గారిని ఇలాంటి ప్రశ్నలు అడుగుటకు ఏమాత్రం అనుమతినివ్వను అని హుజూర్ గారు వెంటనే వకీల్ గారి మూతికి చేయు అడ్డుపెట్టిరి. (సేకరణ: అహ్మదియ్య చరిత్ర భాగం1, పుట 543 అనుబంధము) ఇది హుజూర్ గారి ఉన్నతమైన లక్షణము. తమను తాము ఆపధలోకి నెట్టుకొనుచు తన ప్రాణ శత్రువు గౌరవ మర్యాదలను కాపాడిరి.

మౌల్వి ఫజల్ దీన్ గారు ఈ సంఘటనను గుర్తు చేసినప్పుడల్లా మిర్జా గారు చాలా విచిత్ర స్వభావం గల వ్యక్తులు. ఒక వ్యక్తి వారి గౌరవాన్నే కాకుండ ప్రాణాన్ని తీయడానికి ప్రయత్నిస్తుంటే, ఆ ప్రయత్నాన్ని బలహీన పర్చుటకు కొన్ని ప్రశ్నలు అడుగుచుండగా వారు వెంటనే నేను అలాంటి ప్రశ్నలకు అనుమతి నివ్వను అని అడ్డు పడడం జరుగుతుంది.

(సేకరణ : సీరతుల్ మహది భాగము1, పుట 228-229, ఉల్లెఖనం సంఖ్య 248)

ఇది శత్రుత్వాన్ని తగ్గించి క్షమాగుణం కాకుండ ఉపకారం తలపెట్టు స్వభావంనకు ఉదాహారణ. నేటి కాలంలో మనకు ఈ స్వభావం కేవలం ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యునిలో లభించును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక చోట ఇలా ఉపదేశించిరి: "వల్ కాజిమీనల్ ఘైజ వల్ ఆఫీన అనిన్నాసి వల్లాహ్ ముహిబ్బుల్ ముహసినీన్ " ( ఆలే ఇమ్రాన్:135) అనగా స్వచ్ఛమైనవిశ్వాసులు కోపాన్ని అణిచివేసుకుంటారు, మరియు దౌర్జన్యులను క్షమించివేస్తారు, మరియు చెడుకు సమాధానం చెడుతోనే ఇవ్వరు.

( మజ్‌మూఆ ఇష్తిఆరాత్ సంపుటి1, పుట460, ప్రకటణ నెం॥129, శీర్షిక ప్రభుత్వం శ్రద్ధ చూపు.....అనుబంధము)

మరల వారు జమాఅత్‌ను ఆదేశిస్తు ఇలా తెల్పిరి: ఈ జమాఅత్ ఏర్పాటు చేయుటకు గల ప్రధాన ఉద్దేశము ఏమనగా వాక్కులు, చెవులు, కళ్ళు మె॥ అన్ని అవయవాల నుండి దైవభీతి బహిర్గతము కావలెయును. విశ్వాసపు తేజస్సు ఆ అవయవాల లోన, బయట కనిపించ వలెయును. సద్గుణాలలో ఉన్నత స్థాయిని చేరుకొనవలెను, అనవసర కోపతాపాల నుండి పూర్తిగా విముక్తి పొందాలి.మరల ఇలా తెల్పిరి: జమాఅత్ సభ్యులలో నేటికి అనేకులలో కోపా తాపాలు గలవు. చిన్న, చిన్న విషయాల పైనే అసూయ, ద్వేషాన్ని పెంచుకుంటారు. దాంతో పరస్పరం తగువులాడు కొంటారు. అలాంటి వ్యక్తులకు జమాఅత్‌లో ఏలాంటి స్థానం లేదు. ఒకరు తిట్టినచో ఎదురువారు నిశబ్దముగా , సమాధానం ఇవ్వకుండ ఓర్పుతో ఉండడంలో కల్గె ఇబ్బంది ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ప్రతి సమాజపు సంస్కరణ ప్రథమముగా ప్రవర్తనల ద్వారా జరుగుతుంది. అందుకే ప్రథమ దశలోనే సహనంను పాటించుతు క్రమశిక్షణను అలవర్చుకోవలెయును. అన్నింటి కన్న ఉత్తమమైన సంస్కరణ విధానం ఏమనగా ఎవరైన తిట్టుచున్నప్పుడు "ఓ అల్లాహ్ అతనికి సంస్కారం ప్రసాదించుము. మరియు అతని హృదయంలో గల ఈర్ష్యను దూరం చేయుము " అని ఆవేధనతో అతని కొరకు దు:ఆ చేయవలెను. ప్రపంచ చట్టం ఎలా ఉన్నదో అల్లాహ్ చట్టం కూడ అలాగే కలదు. ప్రపంచీకులు తమ చట్టంను వీడుటకు సిద్ధంగా లేనప్పుడు అల్లాహ్ తన చట్టంను ఎలా వదులుకోగలడు. కావున ఎప్పటి వరకు మీలో మార్పు చేకూరదో, అప్పటి వరకు అల్లాహ్ దృష్టిలో మీకు ఏ మాత్రం విలవ లేదని గ్రహించుము. ధయా, కరుణ, సహనం, మరియు క్షమాగుణం లాంటి ఉన్నతమైన సుగుణాలు ఉండవలసిన చోట క్రూరత్వం ఉన్నచో అల్లాహు తాలా ఏ మాత్రం మిమ్ములను ఇష్టపడడు. ఒకవేళ మీరు ఆ సుంధరమైన సుగుణాలను అలవర్చుకొన్నచో అతి తొందరలో మీరు అతనికి చేరువగుదురు."

( మల్ఫూజాత్ సంపుటి7, పుట127-128)

అల్లాహ్ తాలా మనకు ఈ రమజాన్‌లో ఒక వైపు తమ ఆరాధనల ప్రమాణమును పెంచుకొను, వాటిని శాశ్వతముగా అవలంభించు అనుగ్రహము మనకు కలిగించినట్లే మరో వైపు ఇతర ప్రవర్తనలు, హక్కుల ప్రమాణములను కూడ స్థాపించుచు వాటిని శాశ్వతముగా చేసుకొను అనుగ్రహము కలిగించుగాక! నేను చెప్పినట్లు ఈ విధముగానైనను జమాఅత్ సేవ చేయువారు మొదటగా గృహములలో కూడ, బయట కూడ తమ ఆదర్శములను నెలకొల్పవలసిన అవసరమున్నది.

దుఆల గురించి నేను మరల గుర్తు చేయుచున్నాను. రమజాన్ మొదటి ఖుత్బాలో కూడ చెప్పియుంటిని. క్లుప్తముగా మరల ప్రస్తావింతును. జమాఅత్ అభివృద్ధి, శత్రువుల కుట్రల నుండి సురక్షితముగా యుండుటకు చాలా దుఆలు చేయుము. ఈ రోజులలో తమ కొరకు దుఆ చేయుచున్నట్లే ఇస్లాం విజయము కొరకు కూడ చాలా దుఆలు చేయుము. అల్లాహ్ తాలా మనందరిని ఇందుకు అనుగ్రహించుగాక (ఆమీన్)

# జుమా ప్రసంగము

బద్రి అనుచరుల ప్రస్తావనలో నేను మొదట ప్రస్తావించునట్టి అనుచరుడి పేరు హజ్రత్ యజీద్ బిన్ రుఖైస్ (రజి). హజ్రత్ యజీద్ (రజి) ఖురైష్ వంశానికి చెందిన బనూ అసద్ బిన్ ఖజీమా తెగకు చెందినవారు. హజ్రత్ యజీద్ (రజి) బనూ అబ్దుశంష్ తెగకు మిత్రపక్షకులు.

హజ్రత్ యజీద్ (రజి) తండ్రి పేరు రుఖైస్ బిన్ రహబ్. వీరిని అబూ ఖాలిద్ అనే పేరుతో కూడ పిలిచేవారు. హజ్రత్ యజీద్ (రజి) బదర్, ఉహద్, ఖందఖ్‌లతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. హజ్రత్ యజీద్ (రజి) బదర్ యుద్ధములో తహి వర్గానికి చెందిన అమ్రూ బిన్ సుఫ్యాన్ అనే వ్యక్తిని హతమార్చెను.

హజ్రత్ యజీద్ (రజి) యమామ యుద్ధములో అనగా హిజ్రి 12 వ సంవత్సరములో మృతి చెంది, అమరులైనారు.

ఇప్పుడు ప్రస్తావించబడుచున్న రెండవ అనుచరుడి పేరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మఖ్రమ (రజి). వీరికి అబూ ముహమ్మద్ అను మరొక నామము గలదు. వీరు బనూ ఆమిర్ బిన్ లువ్వి తెగకు చెందినవారు. వీరిని అబ్దుల్లాహ్ అక్బర్ అని కూడ పిలిచేవారు. వీరు ఆరంభములో ఇస్లాంను స్వీకరించిన అనుచరులు. వీరి తండ్రి పేరు ముఖ్రమ బిన్ అబ్దుల్ ఉజ్జా కాగా, తల్లి పేరు బహనాన బిన్త్ సఫ్వాన్. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మఖ్రమకు మసాహఖ్ అను ఒక కుమారుడు ఉన్నట్లు తెలుస్తుంది. వీరు అబ్దుల్లాహ్ భార్య అయిన జైనబ్ బిన్త్ సురాఖ ద్వారా జన్మించిరి.

ప్రస్తావించబడుచున్న అనుచరుడి పేరు హజ్రత్ అమ్రూ బిన్ మఅబుద్ (రజి). వీరి పేరు హజ్రత్ ఉమైర్ బిన్ మఅబుద్ అని కూడ పేర్కొనడం జరుగుతుంది. వీరి తండ్రిగారి పేరు మఅబుద్ బిన్ అజ్‌హర్ కాగా, వీరు అన్సార్ తెగకు చెందిన ఔస్ వర్గపు బనూ జుబియకు చెందిన వారు.

హజ్రత్ అమ్రూ బిన్ మఅబుద్ (రజి) బదర్, ఉహద్, ఖందఖ్ యుద్ధాలతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. హజ్రత్ అమ్రూ బిన్ మఅబుద్ (రజి) హునైన్ యుద్ధం రోజున ధైర్య సాహసాలతో ఎదురునిలిచి పోరాడిన వంద మంది అనుచరులలో ఒకరు.

మరల ప్రస్తావించబడుచున్న అనుచరుడి పేరు హజ్రత్ ఖుబైబ్ బిన్ అద్ది అన్సారి (రజి). హజ్రత్ ఖుబైబ్ బిన్ అద్ది (రజి) అన్సార్ తెగలోని ఔస్ కుటుంబానికి చెందిన బనూ జజ్బా బిన్ ఔఫ్‌కు చెందినవారు. హజ్రత్ ఉమైర్ బిన్ అబి వఖాస్ (రజి) మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేసిన సమయంలో వారికి హజ్రత్ ఖుబైబిన్ అద్ది (రజి)ల మధ్య సోదరభావంను నెలకొల్పిరి.

ఇప్పుడు నేను ఒక ప్రకటన చేయుచున్నాను. తారిఖే అహ్మదియ్యత్ శాఖ వారు ఒక నూతన వెబ్ సైట్‌ను ప్రారంభించారు. ఆ వెబ్‌సైట్ ఉర్దు మరియు ఆంగ్ల భాషలలో అందుబాటులో గలదు. ఆ వెబ్‌సైట్‌లో తారీఖే అహ్మదియ్యత్ మరియు చరిత్రకు సంబంధించిన అనేక జమాఅత్ ప్రచురించిన పుస్తకాలు గలవు. వాటిని అందులో అందుబాటులో ఉంచడం జరుగుతుంది.

బాధకరమైన విషయమేమనగా మన మిష్నరిగారు సఫిఉర్రహ్మాన్ ఖుర్షీద్ గారు ఆఫ్రికా మరియు ఇతర ప్రాంతాలలో ముబల్లిఘ్‌గా పని చేసిన వారు, నుస్రత్ ఆర్ట్ ప్రెస్‌కు మేనేజర్‌గా పని చేసిన వారు వీరి తండ్రిగారు హకీం హఫీజుర్రహ్మాన్ సన్నూరి గారు 16 సెప్టెంబర్‌కు 75 సంవత్సరాల వయస్సులో గుండె ఆగిపోవడం వలన మృతి చెందిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 20 సెప్టెంబర్ 2019 ( 20 తబూక్ 1398 హి.షు) తేదీన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

బద్రి అనుచరుల ప్రస్తావనలో నేను మొదట ప్రస్తావించునట్టి అనుచరుడి పేరు హజ్రత్ యజీద్ బిన్ రుఖైస్ (రజి). హజ్రత్ యజీద్ (రజి) ఖురైష్ వంశానికి చెందిన బనూ అసద్ బిన్ ఖజీమా తెగకు చెందినవారు. హజ్రత్ యజీద్ (రజి) బనూ అబ్దుశంష్ తెగకు మిత్రపక్షకులు. (సీరతున్నబివయ్యత్ లి ఇబ్నే హష్షామ్ పుట 460,.... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2001)

కొందరు వీరి పేరును అరబద్ అని కూడ పేర్కొనడం జరిగింది. కాని ఇది సరికాదు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ లి ఇబ్నే అసీర్ సంపుటి 5, పుట 452, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2008)

హజ్రత్ యజీద్ (రజి) తండ్రి పేరు రుఖైస్ బిన్ రహబ్. వీరిని అబూ ఖాలిద్ అనే పేరుతో కూడ పిలిచేవారు. హజ్రత్ యజీద్ (రజి) బదర్, ఉహద్, ఖందఖ్‌లతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. హజ్రత్ యజీద్ (రజి) బదర్ యుద్ధములో తహి వర్గానికి చెందిన అమ్రూ బిన్ సుఫ్యాన్ అనే వ్యక్తిని హతమార్చెను. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 50, దారుల్ అహాయా అత్తరాసుల్ అరబి 1996)(సీరతున్నబియ్యత్ లి ఇబ్నే హష్షామ్ పుట 480, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2001)

హజ్రత్ యజీద్ (రజి) ఒక సోదరుని పేరు హజ్రత్ సయీద్ బిన్ రుఖైస్. వీరు తమ కుటుంబ సభ్యులతో కలసి మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేసిరి. వీరు మొదట ప్రస్తావనం చేసిన వారిలో పరిగణింప బడుదురు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ లి ఇబ్నే అసీర్ సంపుటి 2, పుట 475, సయీద్ బిన్ రుఖైస్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2008)

హజ్రత్ యజీద్ (రజి) మరొక సోదరుడి పేరు అబ్దుర్రహ్మాన్ బిన్ రుఖైస్(రజి). వీరు ఉహద్ యుద్ధంలో పాల్గొన్నారు. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 4, పుట 370, దారుల్ అహయ అత్తరాసుల్ అరబి 1996)

హజ్రత్ యజీద్ (రజి) గారి సోదరి పేరు హజ్రత్ ఆమ్నా బిన్త్ రుఖైస్(రజి). వీరు ప్రారంభములోనే మక్కాలోనే ఇస్లాం ధర్మమును స్వీకరించిరి. వీరు కూడ తమ కుటుంబ సభ్యులతో కలసి మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేసిరి. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 8, పుట 371, ఆమ్నా బిన్త్ రుఖైస్, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి 1996)

హజ్రత్ యజీద్ (రజి) యమామ యుద్ధములో అనగా హిజ్రి 12 వ సంవత్సరములో మృతి చెంది, అమరులైనారు. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 50, యజీద్ బిన్ రుఖైస్, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి 1996).

యమామ యుద్ధమును గూర్చి వివరములు ఈ విధముగా గలవు. ఇంతకు ముందు కూడ నేను ఈ యుద్ధమును గూర్చి సంక్షిప్తముగా ప్రస్తావించాను.

యమామ యుద్ధము హజ్రత్ అబూ బకర్ (రజి) ఖిలాఫత్ కాలంలో హిజ్రి 11వ సంవత్సరములో జరిగింది. కొందరు చరిత్ర కారులు ఈ

యుద్ధం హిజ్రి 12వ సంవత్సరములో  జరిగిందని పేర్కొన్నారు. ఈ యుద్ధము ముసల్మా కజ్జాబ్ వ్యతిరేకముగా యమామ ప్రాంతంలో చేయడం జరిగింది. హజ్రత్ అబూబకర్ (రజి) హజ్రత్ అక్రమా బిన్ అబూజహల్ ఆధ్వర్యంలో ఒక సైన్యాన్ని ముసైల్మాతో పోరాడుటకు పంపడం జరిగింది. ఈ సైన్యానికి సహాయం అందించుటకు హజ్రత్ షుర్‌హిబీల్ బిన్ హస్నా (రజి) ఆధ్వర్యములో మరొక సైన్యాన్ని పంపడం జరిగింది. హజ్రత్ అక్రమా (రజి) హజ్రత్ షుర్‌హబీల్ (రజి) చేరుకోవడానికి ముందే ముసైల్మాతో యుద్ధం ప్రారంభించెను. తధ్వారా విజయం వారి పేరుమీద వరించునని భావించెను. కాని వారి సైన్యం ముసైల్మాతో  చేతిలో పరాజయం పొందినది. ఈ విషయం హజ్రత్ షుర్ హబీల్ (రజి)కు తెలియగానే వారు వెంటనే మార్గ మధ్యలోనే నిలిచిపోయారు. హజ్రత్ అక్రమా (రజి) అక్కడ జరిగిన ఒక్కొక్క విషయాన్ని అక్షరాలలో వ్రాసి హజ్రత్ అబూబకర్ (రజి) సన్నిధికి పంపిరి. అందుకు హజ్రత్ అబూబకర్ (రజి) సమాధానమునిస్తూ, నీవు ఈ పరిస్థితులలో నన్ను కలువకుము, నేను కూడ నిన్ను కలుసుటకు సుముఖముగా లేను. అంతేగాక నీవు మదీనాకు కూడ తిరిగి రాకుము. ఇక్కడి వారిలో పిరికితనం కల్గును. కావున నీవు నీ సైన్యాన్ని తీసుకొని అమ్మాన్ మరియు ముహిరా ప్రాంతవాసులైన తిరుగుబాటు దారులతో పోరాడుము, ఆ తరువాత యమన్ మరియు హజర్ మౌత్ ప్రాంతములోని తిరుగుబాటు దారులతో కూడ పోరాడుము అని వ్రాసి పంపిరి. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ (రజి) హజ్రత్ షర్‌హబీల్ (రజి) నీవు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ వచ్చే వరకు ఎదురుచూడుము అని సందేశం పంపిరి. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ (రజి) హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి)ను ముసైల్మా కజ్జాబ్‌తో పోరాడుటకు ఒక సైన్యమునిచ్చి పంపిరి. ఆ సైన్యములో ముహాజిర్లు మరియు అన్సారుల్ అధిక సంఖ్యలో పాల్గొనిరి. అన్సార్ వర్గీయులకు నాయకుడిగా హజ్రత్ సాబిత్ బిన్ ఖైస్ (రజి) వ్యవహరించగా, ముహాజిర్లకు నాయకుడిగా హజ్రత్ అబూ హుజైఫా (రజి) మరియు హజ్రత్ జైద్ బిన్ ఖత్తాబ్ (రజి)లు వ్యవహరించిరి. హజ్రత్ షుర్‌హబీల్ (రజి) హజ్రత్ ఖాలిద్ (రజి) చేరుకొనుటకు ముందుగానే ముసైల్మా కజ్జాబ్‌తో యుద్ధం ప్రారంభించి ఓటమిని చవి చూసిరి. ఈ విషయం తెలుసుకున్న హజ్రత్ అబూబకర్ (రజి) హజ్రత్ ఖాలిద్ (రజి)ను వారి సైన్యాన్ని దొంగ దాడుల నుండి కాపాడుటకు హజ్రత్ సలీత్ (రజి) ఆధ్వర్యములో మరొక సైన్యాన్ని పంపిరి. హజ్రత్ అబూబకర్ (రజి) ఇట్లనేవారు. నేను బద్రి అనుచరులతో యుద్ధం చేయించాలని నిశ్చయించుకోలేదని, వారు తమ సత్కారంయములతో  అల్లాహ్ సన్నిధిలో చేరాలని నేను ఆశిస్తున్నాను. వారిని యుద్ధము పాల్గొనింప జేయుటకు బదులుగా వారిని నిలకడగా ఉంచినచో అల్లాహ్ తాలా వారి శుభముల వలన, సత్కార్యుల శుభముల వలన ఇంతకు మించిన సమస్యలన్ని దూరం చేయునని భావిస్తున్నాను.కాని తప్పని పరిస్థితులలో వారిని యుద్ధం చేయుటకు పంపవలసి వచ్చెను. కాని హజ్రత్ ఉమర్ (రజి) ఆలోచనలు ఇందుకు భిన్నముగా ఉండేవి. వారు బద్రి అనుచరులను యుద్ధాలలో పంపేవారు.

మొత్తానికి ఈ యుద్ధములో ముసల్మాను సైన్యము 13వేల సంఖ్యలో ఉండగా, ముసైల్మాకజ్జాబ్ సైన్యం 40వేలకు పైగా ఉందని లిఖించబడింది. ముసైల్మా కజ్జాబ్‌తో పాటు న్నహారు రిజాలు బిన్ ఉన్ఫూ అనే మరొక వ్యక్తి ఉండేవాడు. ఇతడు ముందుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని హుజూర్ (స) వద్ద ఖుర్‌ఆన్ మరియు ధార్మిక పరిజ్ఞానమును  నేర్చుకొనెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇతనిని ముసైల్మా కజ్జాబ్ ప్రవక్తృత్వ ప్రకటనను ఆధారాలతో ఖండించుటకు యమన్ వైపు పంపిరి. కాని అక్కడి చేరుకున్న తరువాత ఈ వ్యక్తి మార్గభ్రష్టత్వమును ఎంచుకొనెను. ఆపై నవూజ్‌బిల్లాహ్ ముసైల్మా కజ్జాబ్ కు ప్రవక్తృత్వములో భాగస్వాముడిని చేసినట్లు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా అసత్య వాగ్దానమును చేసెను. గతంలో మరియు నేడు కూడ మార్గభ్రష్టత్వమును అవలంభించువారు ఇలాంటి ఆరోపణలు, అసత్యాలు ప్రచారం చేస్తుంటారు. మొత్తానికి ఈ వ్యక్తి మార్గభ్రష్టత్వమును అవలంభించిన తరువాత ముసైల్మా వర్గీయులైన బనూ హనీఫా వారు చాలా ప్రభావితులైరి. ఎందుకనగా ఈ వ్యక్తి శిక్షణను నేర్చుకొనుటకు వెళ్ళెను. ఇతని ప్రాంతీయులు కూడ ఇతనిపై చాలా ప్రభావితులై ఉండిరి. ముసైల్మా కజ్జాబ్ ప్రవక్తగా ప్రకటించుకున్నప్పుడు లేని ప్రభావం ఇతడు చేసిన ఆరోపణలు, అసత్యాల వలన అధిక ప్రభావం పడింది. అతడి సాక్ష్యాన్ని వారి తెగకు చెందిన వారు ఆమోదించసాగిరి. ఆపై ముసైల్మాను అనుసరించ సాగిరి. అంతటితో ఆగకుండా వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో లేఖ వ్రాయమని, ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ నిబంధనలను అంగీకరించక పోయినచో వారికి భిన్నముగా మీకు సహాయమును అందించెదమని ముసైల్మాకు సలహానిచ్చిరి. వారి నుండి చేయబడిన ఈ తిరుగుబాటుయే వాస్తవానికి ఈ యుద్ధానికి దారులు తీసాయి.

ఇప్పుడు ఈ యుద్ధమును గూర్చి ప్రస్తావించెదను. హజ్రత్ ఖాలిద్ (రజి) సమీపంనకు చేరినాడని ముసైల్మాకు తెలియగానే అతడు ఉఖ్రబా ప్రాంతములో బసచేసి అక్కడి ప్రజలను తనకు సహాయం చేయమని అర్జించెను. ప్రజలు అధిక సంఖ్యలో అతనికి సహకరించుటకు  ముందుకు వచ్చిరి. ఆ సందర్భములోనే ముజ్జఅ బిన్ మురార ఒక బృందాన్ని తీసుకొని బయటికి వెళ్ళుచుండగా ముసల్మానులు అతనిని అడ్డుకొనిరి. హజ్రత్ ఖాలిద్ (రజి) వారందరిని హతమార్చి కేవలం ముజ్జఅ బిన్ మురారను ప్రాణాలతో బంధించిరి. ఎందుకనగా ఇతడు సైన్యంతో యుద్ధం కొరకు బయలు దేరినాడు. బనూ హునైఫాలో ఇతడికి చాలా గౌరవముండెను. కావున ఇతనిని హతమార్చకుండా కేవలం బంధించిరి. మరోవైపు ముసైల్మా కుమారుడు షుర్‌హబీల్ కూడ బనూ హునీఫా ప్రజలను రెచ్చగొడుతూ నేడు తమ బలంను నిరూపించుకునే రోజు అని ప్రగల్భాలు పలికెను. వారిని ఎంతగా రెచ్చగొట్టాడనగా ఒకవేళ ఈ రోజు మీరు ఓడిపోయినచో మీ మహిళలను బానిసలుగా చేసుకొందురు. వివాహం చేసుకోకుండానే వారితో సు:ఖాలను పొందెదరు. కావున నేడు మీరు మీ గౌరవ మర్యాధలను కాపాడుకోవడం కోసం మీ పూర్తి శక్తి సామర్థ్యాలన్నింటిని వెచ్చించి యుద్ధం చేయండి, మీ మహిళలను కాపాడుకోండి అని రెచ్చగొట్టసాగెను. మొత్తానికి యుద్ధం ప్రారంభమైంది. ముహాజిర్ల పతాకం హజ్రత్ సాలిమ్ మౌలా అబూ ఉజైఫా వద్ద ఉండెను. వాస్తవానికి యుద్ధానికి ముందు ఆ పతాకం అబ్దుల్లాహ్ బిన్ హఫస్ (రజి) వద్ద ఉండెను. కాని వారు అప్పటికే వీర మరణం పొందిరి. అన్సారులా పతాకం హజ్రత్ సాబిత్ బిన్ ఖైస్ (రజి) చేతిలో ఉండెను. ఎంతో భయంకరముగా పోరాడిరి. ముసల్మానులు గతంలో ఇంత భయంకరమైన యుద్ధమును ఎన్నడు  చూడకుండిరి. ఈ యుద్ధములో  ముసల్మానులు  ఓటమిని చవి చూసిరి. బనూ హునైఫా ప్రజలు ముజ్జఅను విడిపించుటకు ముందుకు కదలసాగిరి. అతడిని హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) బంధించెను. కావున వారు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) గుడారం వైపు వెళ్ళసాగిరి. వారు ఆ గుడారం వైపు వెళ్ళి అక్కడికి చేరుకొనిరి. అప్పటికి ఆ గుడారంలో హజ్రత్ ఖాలిద్ (రజి) భార్య ఉండెను. వారు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) భార్యను హతమార్చుటకు ప్రయత్నించగా ముజ్జఆ నేను ఆమెను కాపాడుతానని అభయమునిచ్చాను . కావున మీరు ఆమేను ఏమి అనకుము అని వారిని ముజ్జఅ వారించెను. కేవలం ముసల్మాను పురుషులతోనే యుద్ధం చేయండి అని ముజ్జఅ ఆదేశించగా వారు ఆవేశంతో ఆ గుడారంను కోస్తూ అక్కడి నుండి వెళ్ళిపోయిరి. యుద్ధం చాలా భీకరముగా కొనసాగుచుండెను. బనూ హునీఫా వారు అందరు ఏకమై పూర్తి బలప్రయోగం చేయుచుండిరి. ఆ రోజు కొన్ని సార్లు ముసల్మానులు ఆధిక్యం సాధించుచుండగా కొన్ని సార్లు అవిశ్వాసులు ఆధిక్యమును  సాధించసాగిరి. ఆ యుద్ధములో హజ్రత్ సాలిమ్ (రజి), హజ్రత్ అబూ హుజైఫా (రజి), హజ్రత్ జైద్ బిన్ ఖత్తాబ్ (రజి) వంటి గొప్ప గొప్ప అనుచరులు వీరమరణం పొందిరి.

హజ్రత్ ఖాలిద్ (రజి) ముసల్మానుల ఈ క్లిష్టస్థితిని చూసి, ముసల్మానులపై ఎక్కడి నుండి ఇంత బలంగా దాడి జరుగుతుందో తెలుసుకు నేందుకు, సమస్య తీవ్రతను అర్థం చేసుకొనుటకు  ప్రతి వర్గం వారిని వేరు వేరుగా విడిపొమ్మని ఆదేశించిరి. అదే విధముగా యుద్ధ వరుసలను క్రమ బద్ధీకరించుచుండగా ముసల్మానులు ఒకరితో మరొకరు నేడు వెనుకంజ వేయుటలో మాకు సిగ్గు వేయుచున్నది అని అనుకోసాగిరి. అనగా వారి పరిస్థితిని చూసి వారికి సిగ్గు వేయుచుండెను. ఇలాంటి కఠినమైన దినమును ముసల్మానులు ఎన్నడు చూడలేదు. ముసైల్మా అప్పటి

వరకు ఆ ప్రాంతములోనే స్థిరముగా ఉండెను. అవిశ్వాసులకు యుద్ధ కేంద్ర బింధువుగా నిలిచెను. కావున అతడిని హతమార్చనంత వరకు ఈ యుద్ధం ముగిసిపోదు అని హ్రజత్ ఖాలిద్ (రజి) గ్రహించెను. అందుకోసం ఖాలిద్ (రజి) ముందుకు వచ్చి వీరుల పోరాటంను కోరెను. ఆపై ఓ ముహమ్మద్ ! అనే యుద్ధ నినాదంను నినాదించెను. మైదానంలోకి వచ్చిన ప్రతి ఒక్కరు హతమవుచుండెను. తద్వారా ముసల్మానులు ఉత్సాహంను తమలో నింపుకోసాగిరి.  ఆ తరువాత ఖాలిద్ (రజి) ముసైల్మాను ఆహ్వానించెను. కాని అతడు ముందుకు రాలేదు. పైగా అతడు అక్కడి నుండి పారిపోయెను. చివరికి తన అనుచరులతో కలసి ఒక తోటలో తల దాచుకొనెను. ఆపై ఆతోట తలపులను మూసివేసిరి. అందుకు ముసల్మానులను ఆ తోటను ముట్టడించిరి. ఆ సమయంలో బరాఅ బిన్ మాలిక్ (రజి) ముసల్మానులతో ఓ ముసల్మానులారా! మీరు నన్ను ఎత్తుకొని ఈ గోడలోకి దించండి అని కోరెను. వారు చాలా ధైర్యవంతులు, శక్తి సామర్థ్యములు గలవారు. కాని అందుకు ముసల్మానులు అంగీకరించలేదు. కాని బరాఅ బిన్ మాలిక్ (రజి) తన పట్టును వీడలేదు. ఏ విధముగానైన తనను గోడపైకి చేర్చుమని విన్నవించుకొనెను. చివరికి ముసల్మానులు వారిని గోడపైకి చేర్చిరి. అక్కడి నుండి వారు శత్రువుల స్థావరంలో దూకి తోటలోకి పరిగెత్తిరి. లోనికి వెళ్ళి వారు తోట తలపులు తెరిచిరి. ముసల్మానులు తోటలోకి ప్రవేశించిరి. అక్కడ కూడ భయంకరమైన యుద్ధం జరిగింది. వహషి ముసైల్మాను హతమార్చెను. ఈ వహషియే ఇస్లాంను స్వీకరించుటకు ముందు ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పిన్నాన హ్రజత్ హంజా(రజి)ను హతమార్చి అమరుడిని చేసెను. మరొక కథనములో వహషితో పాటు ఒక అన్సార్ తెగకు చెందిన అనుచరుడు ఇరువురు కలసి ముసైల్మాను హతమార్చినట్లు గలదు. వహషి తన బల్లెమును ముసైల్మా కడుపులో దింపగా ఆ అన్సారుడు తన ఖడ్గముతో ముసైల్మాపై దాడి చేసి హతమార్చెను. ఇద్దరు ఒక్కసారిగా దాడి చేసిరి. అందుకే తరువాత కాలంలో వహషి మా ఇరువురిలో ఎవరి దాడి వలన ముసైల్మా మరణించాడో అల్లాహ్‌కే తెలియును అని అనిరి. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ముసైల్మాను ఒక నల్లజాతి బానిస హతమార్చినట్లు ఒక వ్యక్తి యుద్ధములో గట్టిగా అరిచెను. కావున వహషి చేసిన దాడి వలనే ముసైల్మా మరణించినట్లు ఎక్కువగా భావించడం జరిగింది. హ్రజత్ ఖాలిద్ (రజి) ముజ్జఅ ద్వారా ముసైల్మా శవాన్ని గుర్తింపజేసిరి.

ముజ్జఅ హ్రజత్ ఖాలిద్ (రజి)తో ఇట్లనెను. ముసల్మానులకు వ్యతిరేకముగా పోరాడుటకు వచ్చిన వారిలో అందరు తొందరపరులే, అనుభవం లేని వారే. కోట మొత్తం అనుభవజ్ఞులైన సైన్యంతో నిండి యున్నది. ఇంకా యుద్ధం చేసినచో ముసల్మానులకు చాలా నష్టము వాటిల్లిను. కావున వారి నుండి నాతో సంధి కుదుర్చుకొనుము అని బెదిరించెను. ముజ్జఅ పెద్ద ఎత్తుగడ వేసెను. అందుకు ఖాలిద్ (రజి) అతనితో మిమ్ము ప్రాణాలతో విడిచిపెట్టబడును, నీ బంధీని కూడ విడిచిపెట్టెదము, ఎవ్వరిని ఏమి చేయము, కాని ఇతర వస్తువులన్నింటిని మేము ఆధీన పర్చుకొందుము అని నిబంధనతో సంధి చేసుకొనిరి.

ముజ్జఅ చాలా తెలివి గలవాడు. అందుకే అతడు హ్రజత్ ఖాలిద్ (రజి)తో నేను కోటలోకి వెళ్ళి వారితో సంప్రదింపులు జరిపి వచ్చెదనని తెలిపెను. వాస్తవానికి ముసైల్మా మరణించెను. వారి బలం తగ్గిపోయింది. కాని అతని తెలివి తేటలు ఆ అవిశ్వాసులకు మేలు కలిగించెను. ముజ్జఅ కోటలోకి ప్రవేశించినప్పుడు అక్కడ కేవలం మహిళలు, పిల్లలు వృద్ధులు, బలహీనులు మాత్రమే యుండిరి. అతడు ఒక ఎత్తుగడను ఇలా వేసెను. మహిళలందరికి యుద్ధ కవచంలను తొడిగించి, వారిలో ధైర్యం నింపి కోట గోడలపై నిలబెట్టి నేను తిరిగి వచ్చే వరకు యుద్ధ నినాదంను నినాదిస్తూ ఉండండి అని సలహానిచ్చెను. ఆపై హ్రజత్ ఖాలిద్(రజి) వద్దకు చేరుకొని, నేను నీతో చేసుకున్న ఒప్పందమును అనగా ప్రాణాలు వారివి, సంపద ముసల్మానులకు ను వారు ఏమాత్రం అంగీకరించడం లేదు. అందుకే వారిలో అధికులు వచ్చి కోట గోడపై నిలబడి యుద్ధ నినాధాలు చేయుచున్నారు. వారిని నేను అదుపు చేయలేక పోవుచున్నాను అని తెలిపెను. అందుకు ఖాలిద్ (రజి) కోటవైపు చూడగా అక్కడ సైన్యంతో కోట నిండి యున్నది. మహిళలందరికి యుద్ధ వస్త్రములను తొడిగించిరి. వారందరు ముజ్జఅ ఎత్తుగడ వలన అక్కడ నిలబడిరి. ఆ భయంకరమైన యుద్ధం వలన ముసల్మానులకు చాలా నష్టం వాటిల్లినది. చాలా రోజుల నుండి యుద్ధం జరుగుచుండెను. కావున ముసల్మానులు విజయానందముతో త్వరగా వెనుదిరిగి పోవుటకు చూచుచుండిరి. కావున హ్రజత్ ఖాలిద్ (రజి) వెండి, బంగారం, బానిసలైన పురుషులు, మహిళలలో సగం అప్పగించాలనే నిబంధనపై మరల సంధి కుదుర్చుకొనిరి. మరొక కథనములో నాలుగవ భాగంపై సంధి కుదుర్చుకున్నట్లు గలదు.

ఈ యుద్ధములో ముసల్మానుల వైపు నుండి మదీనాకు చెందిన ముహాజిర్లు మరియు అన్సారులలో 360 మంది వీరమరణం పొందగా, మదీనేతర ముహాజిర్లలో 300 మంది వీరమరణం పొందిరి. బనూ హునీఫాకు చెందినవారిలో ఉక్రబా మైదానంలో 7వేల మంది, తోటలో 7వేల మంది, వారు ఓటమితో పారిపోవుచున్నప్పుడు వేంటాడి వెంటాడి 7వేల మందిని ముసల్మానులు హతమార్చిరి. ఈ సైన్యం మదీనాకు చేరుకున్నప్పుడు హ్రజత్ ఉమర్ (రజి) తన కుమారుడైన అబ్దుల్లాహ్‌తో నీవు జైద్‌కన్న ముందుగా ఎందుకు వీరమరణం పొందలేదు. నీవు ప్రాణాలతో ఉండగానే నీ కుమారుడు వీరమరణం పొందినాడు, నీవు నా నుండి నీ ముఖాన్ని ఎందుకు దాచుకోలేక పోయావు అని ప్రశ్నించిరి. అందుకు హ్రజత్ అబ్దుల్లాహ్ జైద్ అల్లాహ్ తాలాతో వీరమరణంను యాచించెను. అందుకే అతడు వీరమరణంను పొందినాడు. నేను కూడ అందుకు ప్రయత్నించాను కాని నేను ఆ వీరమరణంను పొందలేక పోయాను అని సమాధానమిచ్చెను. మొత్తానికి ఈ యమామ యుద్ధములోనే చాలా మంది అనుచరులు వీరమరణం పొందిరి. ఈ వీరమరణాల తరవాత హ్రజత్ అబూ బకర్ (రజి) ఖుర్‌ఆన్ గ్రంథమును మరి కొన్ని గ్రంథాలుగా (నకలు చేయించిరి) లిఖింపజేసిరి. పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథమును జమా చేసి నకలు వ్రాయించిరి. ఇవి యమామ యుద్ధ సంఘటలు. (కామిలుత్తారీకు సంపుటి 2, పుట 218-223, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2006) (తారీఖు తిబ్రి సంపుటి 3, పుట 300-310, దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2002) (తారీఖు ఇబ్నే ఖుల్దాన్ సంపుటి 3, పుట 231, దారుల్ ఇషాఅత్ కరాచి)

ఇప్పుడు ప్రస్తావించబడుచున్న రెండవ అనుచరుడి పేరు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మఖ్రమ (రజి). వీరికి అబూ ముహమ్మద్ అను మరొక నామము గలదు. వీరు బనూ ఆమిర్ బిన్ లువ్వి తెగకు చెందినవారు. వీరిని అబ్దుల్లాహ్ అక్బర్ అని కూడ పిలిచేవారు. వీరు ఆరంభములో ఇస్లాంను స్వీకరించిన అనుచరులు. వీరి తండ్రి పేరు ముఖ్రమ బిన్ అబ్దుల్ ఉజ్జా కాగా, తల్లి పేరు బహనాన బిన్త్ సఫ్వాన్. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మఖ్రమకు మసాహాఖ్ అను ఒక కుమారుడు ఉన్నట్లు తెలుస్తుంది. వీరు అబ్దుల్లాహ్ భార్య అయిన జైనబ్ బిన్త్ సురాఖ ద్వారా జన్మించిరి.

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ముఖ్రమ ఆరంభములో ఇస్లాంను స్వీకరించిన వారిలో  ఒకరు. వీరికి రెండు సార్లు ప్రస్థానం చేయు భాగ్యము లభించినది. ఒకటి ఎబిసీనియా వైపు, రెండవది మదీనా వైపు. ఇబ్నే ఇస్‌హాఖ్ హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ముఖ్రమను హ్రజత్ జాఫర్ (రజి)తో ఎబిసీనియా వైపు ప్రస్థానం చేసిన అనుచరులలో పేర్కొనడం జరిగింది. యూనుస్ బిన్ బుఖైర్, సల్మా మరియు బుకాయి మొ॥వారు. ఇబ్నే ఇస్‌హాఖ్ పేర్కొన్న విషయాన్ని నకలు చేశారు. అనగా అబ్దుల్లాహ్ బిన్ ముఖ్రమ ఎబిసీనియా వైపు ప్రస్థానం చేశారు. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ముఖ్రమ ప్రస్థానం చేసి మదీనాకు  చేరుకున్నప్పుడు వారు హ్రజత్ కుల్సూమ్ బిన్ హిదమ్ గృహములో బస చేసిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరికి మరియు హ్రజత్ ఫర్వా బిన్ అమ్రూ అన్సారి మధ్య సోదరభావమును

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

నెలకొల్పిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మఖ్రమ బదర్‌తో పాటు ఇతర అన్ని యుద్ధాలలో పాల్గొన్నారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మఖ్రమ బదర్ యుద్ధములో పాల్గొన్నప్పుడు వారి వయస్సు 30 సంవత్సరాలు ఉండెను. వీరు హజ్రత్ అబూబకర్ (రజి) ఖిలాఫత్ కాలంలో జరిగిన యమామ యుద్ధంలో వీరమరణం పొందిరి. అప్పటికి వీరి వయస్సు 41 సంవత్సరాలు ఉండెను.

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 308-309, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).(ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతు స్సహాబ సంపుటి 3, పుట 377-378, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2008)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మఖ్రమకు వీర మరణం పొందాలనే ఉత్సాహం చాలా అధికముగా ఉండెను. ఈ క్రమంలోనే వారు అల్లాహ్ తాలాతో నేను నా శరీరంపై ఉన్నటువంటి అన్ని జోడులపై దైవ మార్గములో ఏర్పడిన గాయాలు చూడనంత వరకు నాకు మరణంను ప్రసాదించకుము అని దుఆ చేసేవారు. చివరికి యమామ యుద్ధంలో వారి అన్ని జోడులపై గాయాలు కాగా వాటి వలనే వారు వీర మరణం పొందిరి. (అల్ అసాబ ఫిత్తమీజ్, సంపుటి 4, పుట 193, దారుల్ ఫికర్ బెహ్రూత్ 2001).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మఖ్రమ చాలా బాగా ప్రార్థనలు చేసేవారు. యుక్త వయస్సులో కూడ చాలా ప్రార్థనలు చేసేవారు. హజ్రత్ ఇబ్నే ఉమర్ ఇట్లు ఉల్లేఖించిరి. యమామ యుద్ధ సమయంలో నేను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మఖ్రమ (రజి) మరియు హజ్రత్ అబూ ఉజైఫా (రజి) స్వతంత్ర బానిస హజ్రత్ సాలిమ్ (రజి) ఒకే చోట ఉన్నాము. మేము ఒకరి తరువాత ఒకరం మేకలను కాసేవారము. సైన్యం కొరకు కొంత సంపద కూడ ఉండెను. దానిని కాపాడవలసిన బాధ్యత కూడ ఉండెను. కావున ఏ రోజైతే యుద్ధం ప్రారంభమైనదో ఆ రోజే మేకలను కాసే బాధ్యత నాకు అప్పగించబడెను. కావున నేను మేకలను మేపుకొని సాయంత్రము వచ్చే వరకు యుద్ధ మైదానంలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మఖ్రమ గాయాలతో పడి ఉండడంను చూశాను. నేను వారి వద్ద నిలబడి ఉన్నాను. వారు ఓ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్! ఉపవాసముండువారు ఉపవాసమును విడిచినారా? ఉపవాసము విడుచు సమయమైనదా? అని అడిగిరి. అందుకు నేను అవును అని సమాధానమిచ్చాను. అప్పుడు వారు నా ఢాలులో కొన్ని మంచి నీళ్ళు ఇవ్వుము నేను ఉపవాసం విడిచెదను అని అనిరి. వారు యుద్ధంలో కూడ ఉపవాసంను కొనసాగించిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) మరల ఇట్లనిరి. నేను మంచి నీళ్ళు తీసుకురావడానికి వెళ్ళి తిరిగి వచ్చే సరికి వారు మృతి చెంది ఉన్నారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 3, పుట 377, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్రూత్ 2008) ( సీరతుస్సహాబ సంపుటి 2, పుట 570)

ప్రస్తావించబడుచున్న అనుచరుడి పేరు హజ్రత్ అమ్రూ బిన్ మఅబుద్ (రజి). వీరి పేరు హజ్రత్ ఉమైర్ బిన్ మఅబుద్ అని కూడ పేర్కొనడం జరుగుతుంది. వీరి తండ్రిగారి పేరు మఅబుద్ బిన్ అజ్‌హర్ కాగా, వీరు అన్సార్ తెగకు చెందిన ఔస్ వర్గపు బనూ జుబియకు చెందిన వారు. (సీరతున్నబివయ్యత్ లి ఇబ్నే హష్షామ్, పుట 465, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)

హజ్రత్ అమ్రూ బిన్ మఅబుద్ (రజి) బదర్, ఉహద్, ఖందఖ్ యుద్ధాలతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. హజ్రత్ అమ్రూ బిన్ మఅబుద్ (రజి) హునైన్ యుద్ధం రోజున ధైర్య సాహసాలతో ఎదురునిలిచి పోరాడిన వంద మంది అనుచరులలో ఒకరు. ఈ వంద మంది అనుచరుల సంపదకు అల్లాహ్ తాలా బాధ్యత వహించెను. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 353, ఉమైర్ బిన్ మఅబుద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012). వీరందరు ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పోరాడిరి. మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఇట్లు ఉల్లేఖించిరి. హునైన్ యుద్ధము రోజున మా పరిస్థితి ఎలా ఉండేననగా, ముసల్మానులలో రెండు బృందాలు వెనుకడుగు వేశాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద చివరికి 100 మంది అనుచరులు కూడ లేని ఒక సమయం వచ్చినది. (సునన్ తిర్మిజి అబువాబుల్ జిహాద్, హదీస్ 1689)

హునైన్ యుద్ధ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉన్నటువంటి అనుచరుల సంఖ్య ఒక్కొక్క కథనములో ఒక్కొక్క విధముగా గలదు. వారి దృష్టిలో అనుచరుల సంఖ్య 80 నుండి 100 మధ్యలో ఉండెను. (సబీలుల్ హుదా వర్రషాద్ సంపుటి 5, పుట 484)

కొందరు వంద మంది అనుచరులు గలరని పేర్కొన్నారు. మొత్తానికి చాలా తక్కువ సంఖ్యలో ఉండిరి.

మరల ప్రస్తావించబడుచున్న అనుచరుడి పేరు హజ్రత్ నుమాన్ బిన్ మాలిక్ (రజి).హజ్రత్ నుమాన్ బిన్ మాలిక్ (రజి)ను నుమాన్ బిన్ ఖౌఖల్ అని కూడ అంటారు. ఇమాం బుఖారి గారు వారి ఇబ్నే ఖౌఖల్ అని ప్రస్తావించిరి. అల్లామా బద్రరొద్దిన్ అయిని అను ఒక పండితుడు బుఖారి విశ్లేషణలో ఈ విధముగా వ్రాసారు. ఇబ్నే ఖౌఖల్ పూర్తి పేరు నుమాన్ బిన్ మాలిక్ బిన్ సఅబ బిన్ అస్రమ్. సఅలబ లేదా అస్రమ్‌లకు బిరుదు ఖౌఖల్. నుమాన్ తమ తాత వైపు సూచించబడేవారు. అందుకే వారిని నుమాన్ బిన్ ఖౌఖల్ అని పిలిచేవారు. (సహి బుఖారి కితాబుల్ జిహాద్ వస్సిర్, హదీస్ 2827) (ఉమ్దతుల్ ఖారి సంపుటి 14, పుట 182-183)

హజ్రత్ నుమాన్ బిన్ మాలిక్ (రజి) నడకలో కొంచం వంకర నడక కనిపించేది. (మఅరుఫతు స్సహాబ సంపుటి 4, పుట 317, హదీస్ 2850, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002).

హజ్రత్ నుమాన్ బిన్ మాలిక్ (రజి) తండ్రి పేరు మాలిక్ బిన్ సఅల కాగా, తల్లి పేరు అమ్రా బిన్త్ జియాద్. వీరు హజ్రత్ ముజ్జజర్ బిన్ జియాద్ సోదరి. హజ్రత్ నుమాన్ (రజి) అన్సార్ వర్గపు ఖజ్‌రజ్ తెగకు చెందిన బని ఘనమ్‌కు చెందినవారు. ఈ తెగవారు ఖౌఖల్ పేరుతో చాలా ప్రసిద్ధి చెందిరి. ఇబ్నే హష్షామ్ దృష్ట్యా హజ్రత్ నుమాన్ బిన్ మాలిక్ నుమాన్ బిన్ ఖౌఖల్ పేరుతో ప్రసిద్ధి చెందినట్లు గలదు. ఇబ్నే హష్షామ్ వారిది బనూ అద్ది తెగ అని పేర్కొన్నారు. ఖౌఖల్ అని ఎందుకు పిలువబడే వారు అనే విషయాన్ని గత జుమా ప్రసంగంలో కూడ తెల్పినాను. మదీనాలో ఎవరైన ఏ నాయకుని వద్దనైన అభయం పొందినచో వారిని ఆ పర్వతముపై నీ ఇష్టము వచ్చినట్లు ఎక్కుము అని అనేవారు. అనగా నీవు అభయంలోకి వచ్చావు. నీకు ఇష్టము వచ్చినట్లు ఉండుము. నిన్ను ఎవ్వరు కూడ ఏమి అనరు అని అర్థం. నీకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. సంతోషముగా ఉండుము. నీకు నచ్చినంత తినుము అనిఅర్థం. అందుకే అభయమిచ్చు వారిని ఖవాఖిల్ అని పిలిచేవారు. చరిత్ర కారులైన ఇబ్నే హష్షామ్ గారిట్లనిరి. ఇలాంటి నాయకులు ఎవరికైన అభయమిచ్చినచో వారికి ఒక బాణమునిచ్చి నీకు ఇష్టం వచ్చినచోటకు వెళ్ళుము అని అనేవారు. హజ్రత్ నుమాన్(రజి) తాత గారైన సఅలబ బిన్ దఅద గారిని ఖవాఖిల్ అని పిలిచేవారు. అనగా వీరి తాత గారు కూడ అభయమిచ్చేవారు. అదే విధముగా ఖజ్‌రజ్ నాయకులు ఘనమ్ బిన్ ఔఫ్‌ను కూడ ఖౌఖల్ అని పిలిచేవారు. అదే విధముగా ఉబాదహ్ బిన్ సామత్ (రజి) కూడ ఖౌఖల్ పేరుతో పిలువబడేవారు. బనూ సాలిమ్, బనూ ఘనమ్, బనూ ఔఫ్ బిన్

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

ఖజ్‌రజ్‌లను కూడ ఖవాఖిల్ అనేవారు. బనూ ఔఫ్ నాయకులు హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ (రజి).

హజ్రత్ నుమాన్ బిన్ మాలిక్ (రజి)బదర్ మరియు ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వీర మరణం పొందిరి. వారిని సఫ్వాన్ బిన్ ఉమయ్యా హతమార్చెను. మరొక కథనము ప్రకారం హజ్రత్ నుమాన్ బిన్ మాలిక్ (రజి) ను అబాన్ బిన్ సయీద్ హతమార్చినట్లు గలదు. హజ్రత్ నుమాన్ బిన్ మాలిక్(రజి), హజ్రత్ ముజ్జజర్ బిన్ జియాద్ (రజి), హజ్రత్ ఉబాదహ్ బిన్ హస్హాస్ (రజి)లను ఉహద్ మైదానంలో ఒకే సమాధిలో ఖననం చేసిరి.(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 414, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్‌రూత్ 2012), ఉసదల్ ఘాబా సంపుటి 3, పుట 158-159, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్‌రూత్ 2008).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధం కొరకు బయలు దేరుచున్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్లాహ్ బిన్ ఉబైబిన్ సులూల్‌ను సలహా అడిగినప్పుడు హజ్రత్ నుమాన్ బిన్ మాలిక్ (రజి) ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! నేను తప్పకుండా స్వర్గములో ప్రవేశించెదను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా వెళ్ళగలవు? అని ప్రశ్నించిరి. అప్పుడు నుమాన్ బిన్ మాలిక్ (రజి) ఇలా సమాధానమిచ్చిరి. అల్లాహ్ తప్ప మరెవరు ఆరాధనకు అర్హులు కారని, మీరు సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలా యొక్క సందేశ హరులని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. మరియు నేను యుద్ధం నుండి వెనుదిరుగను అని తెల్పిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు సత్యమును పలికావు అని బలపర్చిరి. అలా వారు ఆ రోజునే వీరమరణం పొందిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 5, పుట 322).

ఖాలిద్ బిన్ అబూ మాలిక్ జహది ఇలా ఉల్లేఖించిరి. నేను నా తండ్రిగారి పుస్తకములో ఈ కథనమును చదివాను. హజ్రత్ నుమాన్ బిన్ ఖౌఖల్ అన్సారి(రజి) ఇలా దుఆ చేసిరి. నీపై ప్రమాణం చేస్తున్నాను. ఓ నా సంరక్షకుడా! సూర్యుడు అస్తమించక ముందే నేను నా వంకర నడవడికతో పచ్చని స్వర్గములో నడుస్తుంటాను. అలా వారు ఆ రోజే ఆ విధముగా వీరమరణం పొందిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ తాలా వారి దుఆను ఆమోదించెను. ఎందుకనగా వారు స్వర్గములో నడుస్తుండగా నేను దివ్యదృశ్యంలో వారిని చూశాను. అల్లాహ్ తాలా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు దివ్య దృశ్యంలో చూపించిరి. అక్కడ వారు ఎలాంటి తడబాటు లేకుండ నడుస్తున్నారు. (మఆరుఫతుస్సహాబ సంపుటి 4, పుట 317, నుమాన్ బిన్ ఖౌఖల్ అన్సారి, దారుల్ కుతుబుల్ ఇలల్మియత్ బెహ్‌రూత్ 2002)

హజ్రత్ అబూబహురైర (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమయంలో ఖైబర్‌లో ఉన్నారు. అప్పటికే అనుచరులు ఖైబర్‌పై విజయంను సాధించారు. అప్పుడు నేను ఓ రసూలుల్లాహ్ ! నాకు కూడ కొంత భాగమును ఇవ్వుము అని విన్నవించుకుంటిని. సయీద్ బిన్ ఆస్ కుమారులలో ఒకరు ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! వారికి భాగంను ఇవ్వకుము. అప్పుడు హజ్రత్ అబూబహురైర ఇట్లనిరి. ఇతడు హజ్రత్ నూమాన్ బిన్ ఖౌఖల్‌ను హతమార్చినాడు. అందుకు ఇబ్నే సయీద్ బిన్ ఆస్ ఇట్లనిరి. ఇతడు మాపై గర్వమును ప్రదర్శిస్తున్నాడు. తహామా ప్రాంతములో ఉన్నటు వంటి సఅన్ పర్వతముపై నుండి ఇప్పుడే ఇతడు మేకలను మేపుకుంటూ మా వద్దకు వచ్చాడు. ఆపై నేను ఒక ముసల్మాను వ్యక్తిని హతమార్చినానని నాపై ఆరోపణలు చేస్తున్నాడు అని అనెను. ఈ పర్వతము హజ్రత్ అబూ బహురైరహ్ (రజి) తెగకు చెందిన దోస్ వారి పర్వతాలలో ఒక పర్వతము పేరు. ఆపై మరల ఇట్లనెను. నా చేతిలో అల్లాహ్ తాలా ఎవరికైతే గౌరవంను ప్రసాధించాలని భావించెనో వారికి గౌరవంను ప్రసాధించెను. నన్ను అతని చేతులలో అవమానింపజేయలేదు. ఎంతో చాకచక్యముగా వివరించెను. సఫ్వాన్ ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ వాధనల తరువాత వారికి భాగమునిచ్చారా? లేదా? అనే విషయం నాకు ఖచ్చితముగా తెలియదు అనిరి.

(సహీ బుఖారి కితాబుల్ జిహాద్, హదీస్ 2827)

హజ్రత్ జాబిర్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ నూమాన్ బిన్ ఖౌఖల్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లు ప్రశ్నించిరి. ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం ఒకవేళ నేను ఫర్జ్ నమాజ్‌లను సల్పుచూ, రమజాన్ మాసంలో ఉపవాస దీక్షను పాటించి, హలాల్‌ను హలాల్‌గా, హరామ్‌ను హరామ్‌గా ప్రకటించి, అందులో ఎలాంటి హెచ్చుతగ్గులు చేయనిచో నేను స్వర్గములో ప్రవేశించుదునా? అని ప్రశ్నించిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానమిచ్చిరి. అందుకు మరల వారిట్లనిరి. దేవుని ప్రమాణం!. నేను ఈ విషయంలో ఏమాత్రం హెచ్చుతగ్గులు చేయను. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 23, పుట 78).

హజ్రత్ జాబిర్ (రజి) మరల ఇలా ఉల్లేఖించిరి. నుమాన్ బిన్ ఖౌఖల్ శుక్రవారం రోజున మస్జిద్‌లోకి ప్రవేశించెను. అప్పటికే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జుమా ప్రసంగం ప్రసంగించు చుండిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇట్లనిరి. ఓ నుమాన్ ! రెండు రకాతుల నమాజ్‌ను సల్పుము. ఇవి జుమా నమాజ్ యొక్క సున్నత్‌లు. జుమా విషయములు కూడ ఇందులో పేర్కొనడం జరిగింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జుమా ప్రసంగం చేయుచుండిరి. మధ్యలో నుమాన్‌ను రెండు రకాతుల సున్నత్‌లు సల్పమని, అవి కూడ సంక్షిప్తముగా సల్పమని ఆదేశించిరి. మరల హుజూర్ (స) ఇట్లనిరి. మీలో నుండి ఎవరైన మస్జిద్‌కు వచ్చిన సమయంలో ఇమామం ఖుత్బా ప్రసంగించుచున్నచో రెండు రకాతుల నమాజ్‌ను, సంక్షిప్తముగా సలుపవలెను. (మారుఫతు స్సహాబ, సంపుటి 4, పుట 317, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

మరల ప్రస్తావించబడుచున్న అనుచరుడి పేరు హజ్రత్ ఖుబైబ్ బిన్ అద్ది అన్సారి (రజి). హజ్రత్ ఖుబైబ్ బిన్ అద్ది (రజి) అన్సార్ తెగలోని ఔస్ కుటుంబానికి చెందిన బనూ జహ్బా బిన్ ఔఫ్‌కు చెందినవారు. (ఉసదుల్ ఘాబా, సంపుటి 1, పుట 681, ఖుబైబ్ బిన్ అద్ది దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్. 2003)

హజ్రత్ ఉమైర్ బిన్ అబి వఖాస్ (రజి) మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేసిన సమయంలో వారికి హజ్రత్ ఖుబైబిన్ అద్ది (రజి)ల మధ్య సోదరభావంను నెలకొల్పిరి. (అయూనుల్ అసర్ సంపుటి 1, పుట 232).

హజ్రత్ ఖుబైబిన్ అద్ది (రజి) బదర్ యుద్ధములో పాల్గొనిరి. వారు ఆ యుద్ధములో హారిస్ బిన్ ఆమిర్‌ను హతమార్చిరి. బదర్ యుద్ధములో సైనికుల సామాగ్రిని చూసే బాధ్యత కూడ వీరికే అప్పగించబడెను. (సీరతుస్సహాబ సంపుటి 3, భాగం 4, పుట 309)

హజ్రత్ ఖుబైబ్ బిన్ అద్ది (రజి) హిజ్రి 4వ సంవత్సరములో జరిగిన రజియి ఘటనలో కూడ పాల్గొనిరి. హజ్రత్ ఖుబైబ్ బిన్ అద్ది (రజి) మరియు







హజ్రత్ జైద్ బిన్ దసినా (రజి)లను అవిశ్వాసులు బంధించిరి. ఆపై వీరిని మక్కాకు తీసుకొని వెళ్ళి అక్కడ వీరిని విక్రయించిరి. హారిస్ బిన్ ఆమిర్ కుమారులు తమ తండ్రిని హతమార్చినందుకు ప్రతీకారం తీర్చుకొనుటకై హజ్రత్ ఖుబైబ్ (రజి)ను కొనుగోలు చేసిరి. బదర్ యుద్ధంలో హజ్రత్ ఖుబైబ్ (రజి) హారిస్ బిన్ ఆమిర్‌ను హతమార్చిరి. ఇబ్నే ఇస్‌హాఖ్ దృష్ట్యా, ఉజైర్ బిన్ అబూ ఇహాబ్ తైమిమీ హజ్రత్ ఖుబైబ్ (రజి)ను కొనుగోలు చేసినట్లు గలదు. వీరు హారిస్ బిన్ ఆమిర్ కుమారుల మిత్రులు. ఇతని నుండి హారిస్ కుమారుడైన ఉక్బా హజ్రత్ ఖుబైబ్ (రజి)ను కొనుగోలు చేసిరి. తద్వారా తమ తండ్రి ప్రతీకారంను తీర్చుకోవచ్చని భావించిరి. మరో కథనములో ఈ విధముగా కూడ గలదు. ఉక్బా బిన్ హారిస్ హజ్రత్ ఖుబైబ్ (రజి)ను బనూ నజ్జార్ తెగ నుండి కొనుగోలు చేసినట్లు కూడ గలదు. మరొక కథనములో ఈ విధముగా కూడ గలదు. అబూ ఇహాబ్, అక్రమా (రజి) బిన్ అబూ జహల్, అఖ్నస్ బిన్ షురైఖ్, ఉబైదహ్ బిన్ హాఖీమ్, ఉమయ్య బిన్ అబూ ఉత్బా హజ్రమీ కుమారులు మరియు సఫ్వాన్ బిన్ ఉమయ్య మొదలుగు వారందరు కలసి హజ్రత్ ఖుబైబ్ (రజి)ను కొనుగోలు చేసిరి. వీరందరి తండ్రులు బదర్ యుద్ధములో హతమార్చపడిరి. వీరందరు హజ్రత్ ఖుబైబ్ (రజి)ను కొనుగోలు చేసి ఉక్బా బిన్ హారిస్‌కు అప్పగించిరి. అతడు వీరి(రజి)ని తమ గృహములో బంధించెను. (అల్ ఇస్తియాబ్ ఫి మాఅరుఫతుస్సహాబ, సంపుటి 2, పుట 23-25, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2002)

బుఖారిలో రజియి ఘటనను గూర్చి ఈ విధముగా గలదు. హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఈ విధముగా ఉల్లేఖించిరి. పది మంది అనుచరులతో కూడిన ఒక బృంధాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిస్థితులను కనుగొనుటకై పంపిరి. హాసిమ్ బిన్ ఖత్తాబ్ గారి తాతగారైన హజ్రత్ ఆసిమ్ బిన్ సాబిత్ అన్సారి (రజి)ను వారికి నాయకుడిగా నియమించిరి. వీరందరు తమ కర్తవ్య నిర్వాహణ కోసం బయలు దేరినారు. వీరు ఉస్ఫాన్ మరియు మక్కా మధ్యలో ఉన్నటు వంటి హదా ప్రాంతమునకు చేరుకోగానే వీరిని గూర్చి ఎవరో బనూ లైహాన్ వారికి సమాచారమును అందించిరి. బనూ లైహాన్ హుజైల్ వర్గానికి చెందిన ఒక తెగ. ఈ సమాచారమును తెలుసుకోగానే బనూ లైహాన్‌కు చెందిన 200 మంది విల్లుకారులు వారిని వెంబడించుటకు బయలు దేరి వారి అడుగులను గుర్తుపట్టుచూ వారి వద్దకు చేరుకొనిరి. అలా వారు ఒకచోట కూర్చుని ఖర్జూరాలు తిన్న ప్రాంతానికి ఈ అవిశ్వాసులు చేరుకొనిరి. ఈ పది మంది అనుచరులు మదీనా నుండి తమ ఆహారముగా ఖర్జూరాలను వెంట తెచ్చుకొనిరి. ప్రయాణంలో సహజంగా తిని త్రాగుటకు ఆహారమును తీసుకెళ్ళుతుంటారు. కావున ఒక ప్రాంతములో వారు కూర్చొని ఖర్జూరాలు తిని మంచినీళ్ళు త్రాగి ముందుకు వెళ్ళారు. కావున అక్కడ వారు తిన్నటు వంటి ఖర్జూరపు ఫలముల గింజలు పడి ఉన్నవి. ఆ గింజలను చూసి వారు ఇవి మదీనాకు చెందిన ఖర్జూరములే అని నిర్ధారించుకొనిరి. ఆ తరువాత వారు ఆ పది మంది అనుచరుల పాదాల ఆనవాళ్ళను చూస్తూ వారిని వెంబడించిరి.

ఆసిమ్ మరియు వారి మిత్రులు అవిశ్వాసులు వెంబడిస్తున్నారనే విషయాన్ని గ్రహించినప్పుడు వారందరు ఒక మట్టి దిబ్బపైకి చేరుకొనిరి. ఆ అవిశ్వాసులు వారిని చుట్టు ముట్టి, మీ క్రిందికి వచ్చి మిమ్మలను మీరు మాకు అప్పగించుకున్నచో మీకు ఎలాంటి ప్రాణ నష్టమును కల్గించమని వారు నమ్మబలికిరి. అందుకు ఆ పది మంది అనుచరులకు నాయకుడిగా వ్యవహరిస్తున్నటు వంటి ఆసిమ్ బిన్ సాబిత్ (రజి) వారికి సమాధానమిస్తూ ఒకవేళ నేను ఈ అవిశ్వాసుల అభయమును నమ్మినచో నేను ఈ మట్టి దిబ్బపై నుండి క్రిందికి దిగి రావలసి వచ్చును. కావున నేను ఈ అవిశ్వాసుల అభయమును ఏ మాత్రం విశ్వసించను అని చెప్పిరి. ఆ తరువాత వారు ఓ అల్లాహ్! నీ ప్రవక్తకు మా పరిస్థితిని గూర్చి తెలియజేయుము అని దుఆ చేసిరి. అంతలోనే వారు ఈ అనుచరుల బృంధముపై బాణాలు సంధించి, ఆసిమ్ (రజి)తో కలిపి ఏడుగురిని హతమార్చిరి. మిగిలిన ముగ్గురు అనుచరులు వారి వాగ్దానం, అభయముపై నమ్మకాన్ని కుదుర్చుకొని వారి వద్దకు వచ్చిరి. వారిలో ఖుబైబ్ అన్సారి (రజి), ఇబ్నే దసీనా (రజి)తో పాటు మరొకరు గలరు. వీరు క్రిందికి రాగానే వీరిని కూడ అవిశ్వాసులు ముట్టడించిరి. వారు తమ విల్లుల త్రాడులను విప్పి వారి బాణాలను కట్టగట్టి మిగిలిన త్రాడుతో వీరిని బంధించి తీసుకవెళ్ళ సాగిరి. మూడవ అనుచరుడు ఇలా అనిరి. ఇది మీరు చేస్తున్న మొదటి మోసం. కావున దేవుని సాక్షిగా తెల్పుచున్నాను. నేను మీ వెంట రాలేను, అమరులైన వీరిలోనే నాకు సన్మార్గము కనిపిస్తున్నది, నేను ఇక్కడే ఉంటాను. మీరు నన్ను హతమార్చ దలుచుకున్నచో హతమార్చుకొనుము అని ఖరాఖండిగా చెప్పిరి. వారు ఈ అనుచరుడిని బలవంతముగా తీసుకెళ్ళుటకు ప్రయత్నించిరి. ఆ ప్రయత్నంలో తగాద కూడ జరిగింది. ఎలాగైన వారిని తీసుకెళ్ళాలి అని అవిశ్వాసులు పట్టుబట్టినప్పటికి వారు వెళ్ళుటకు సిద్ధముగా లేకుండిరి. చివరికి వారు వీరిని హతమార్చిరి. ఖుబైబ్ మరియు ఇబ్నే దస్నా (రజి)అను మాత్రమే పట్టుకొని బంధించి తీసుకెళ్ళి మక్కాలో వీరిని విక్రయించిరి. ఇది బదర్ యుద్ధము తరువాత జరిగిన ఘటణ. ఖుబైబ్ (రజి)ను బనూ హారిస్ బిన్ ఆమిర్ బిన్ నౌఫిల్ బిన్ అబ్దుల్ మన్నాఫ్ కొనుగోలు చేసిరి. ఈ ఖుబైబ్ (రజి)యే బదర్ యుద్ధములో హారిస్ బిన్ ఆమిర్‌ను హతమార్చిరి. అందుకు ఖుబైబ్ (రజి)ను వారు బంధీగా చేసుకొనిరి.

ఇబ్నే షహాబ్ ఇట్లు తెల్పిరి. ఉబైదుల్లాహ్ బిన్ అయాజ్ నాతో ఇట్లనిరి. హారిస్ కుమార్తే నాతో ఇట్లనిరి. మేము వారిని హతమార్చాలని నిశ్చయించు కున్నాము. ఎవరైతే వారిని కొనుగోలు చేసి బంధించిరో వారు వీరిని అనగా హజ్రత్ ఖుబైబ్ (రజి) హతమార్చాలని నిశ్చయించుకొనిరి. హజ్రత్ ఖుబైబ్ (రజి) ఆ బంధీలోనే గడ్డం చేసుకొనుటకు ఒక కత్తిని అడిగిరి. ఈ ఘటణ చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్నది. వారి కోరిక మేరకు హజ్రత్ ఖుబైబ్(రజి)కు కత్తిని ఇవ్వడం జరిగింది. హారిస్ కుమార్తే మరల ఇట్లనిరి. ఆ సమయంలో నాకు తెలియకుండా నా కుమారుడు ఖుబైబ్ వద్దకు వెళ్ళెను. నా కుమారుడిని వారు ఎత్తుకొని తన ఒడిలో కూర్చోబెట్టు కొనిరి. కత్తి కూడ వారి చేతిలో ఉండెను. ఆ దృశ్యమును చూసి ఆమే చాలా కంగారు పడిపోయింది. ఆమే కంగారును ఆమే ముఖము ద్వారా హజ్రత్ ఖుబైబ్ (రజి) గుర్తుపట్టిరి. నేను నీ కుమారుడిని ఎక్కడ చంపివేస్తానో అని నీవు భయపడుచున్నావా? నేను అలాంటి వాడిని కాను, అలా చేయను అని వారికి సమాధానమిచ్చెను. హారిస్ కూతురు మరల ఇట్లనిరి. దేవుని సాక్షిగా చెబుతున్నాను నేను ఖుబైబ్ కంటే మంచి ఖైధీని ఎక్కడ చూడలేదు. మరల ఇట్లనిరి. దేవుని ప్రమాణం! ఒకరోజు నేను వారి చేతిలో ఒక ద్రాక్ష గుచ్చను చూశాను. ద్రాక్ష గుచ్చ నుండి వారు ద్రాక్ష పండ్లు తినుచుండిరి. వాస్తవానికి వారు గొలుసులతో బంధించబడిరి. ఆపై మక్కాలో ఆ సమయంలో ఎలాంటి ఫలాలు లభించేవికావు. మరల వారిట్లనిరి. ఆ ద్రాక్ష పండ్లు అల్లాహ్ తాలా వైపు నుండి వారికి వచ్చేవి. తరువాత రోజులలో వారిని హతమార్చుటకు మక్కా నుండి బయటికి తీసుకవెళ్ళినప్పుడు వారు రెండు రకాతుల నమాజ్ సల్పుటకు అనుమతి కోరిరి. అందుకు వారు అనుమతించగా వారు త్వర త్వరగా రెండు రకాతులు నమాజ్ సల్పిరి. ఆ తరువాత వారిట్లనిరి. నేను మరణ భయంతో ఇంత సేపు నమాజ్ సల్పుచున్నాను. ఈ నమాజ్ ద్వారా నేను మరణం నుండి కాపాడుకోవాలని భావిస్తున్నాననే ఆందోళన మీకు కల్గినచో నేను మరి కొద్ది సేపు నమాజ్ సల్పేవాడిని. ఆ తరువాత వారు తమ దేవునితో దుఆ చేయుచూ ఇట్లనిరి. ఓ అల్లాహ్! వీరిని ఒక్కొక్కరిగా నాశనం చేయుము. వారిని హతమార్చు నప్పుడు వారు ఈ విధముగా దుఆ చేసిరి. ఓ అల్లాహ్ ! నీవు వారిని ఒక్కొక్కరిగా నాశనం చేయుము. ఆ తరువాత హజ్రత్ ఖుబైబ్ (రజి) ఈ పంక్తులను చదివిరి.

వలస్తూ ఉబాలి హీన ఉక్తలు ముస్లిమన్
అలా అయ్యి షిక్కిన్ కాన లిల్లాహి మస్రఇ.
వ జాలిక ఫి జాతిల్ ఇలాహి వ ఇన్‌యషాఅ
యుబారిక్ అలా అవ్‌సాలి షిల్‌విన్ ముమజ్జఇ

నేను ముసల్మానుగా మరణించుచున్నాను. ఏ ప్రక్కకు పడిపోతాను అనే ఆందోళన నాకు లేదు. నా ఈ మరణం అల్లాహ్ కొరకు. ఒకవేళ అతడు కోరుకున్నచో శరీరపు ముక్క ముక్కలను కూడ కలిపి జోడించును.

అల్లామా హజర్ ఉస్కాలాని బుఖారివిశ్లేషణ చేసిరి. వారు రజియి ఘటణను గూర్చి ఒక హదీస్‌ను తీసుకొని ఈ విధముగా విశ్లేషించిరి. హజ్రత్ ఖుబైబ్ (రజి) వీరమరణం పొందు సమయంలో ఈ విధముగా

దుఆ చేసిరి. అల్లాహుమ్మ అహ్‌సిహిం అదద ఓ అల్లాహ్ ! ఈ శత్రువుల సంఖ్యను గుర్తుంచుకొనుము. నా ఈ శత్రువులను నీవు లెక్కించుకొనుము. తద్వారా వారితో ప్రతీకారం తీర్చుకొనుము. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఉక్తులుహుం బదదన్ వలా తుబ్కి మిన్‌హుం అహద కావున వీరిని ఒక్కొక్కరిని పట్టుకొని ప్రతీకారం తీర్చుకొనుము. వారిలో ఏ ఒక్కరిని వదులకుము. (బుఖారి కితాబుల్ ముఘాజి, హదీస్ 3045) (ఫతహ్ బారి షరహ్ సహి బుఖారి భాగం 7, పుట 488)

మొత్తానికి వారు నఫిల్ నమాజ్ సల్పిరి. ఆ తరువాత హారిస్ కుమారుడు ఉక్బా హజ్రత్ ఖుబైబ్ (రజి)ను వేరొక చోటుకు తీసుకెళ్ళి వారిని అమరుడిని చేసిరి. బుఖారి హదీస్‌లలో మరొక కథనము ఈ విధముగా గలదు. ఆ కథనము ప్రకారం హజ్రత్ ఖుబైబ్ (రజి)ను అబూ సరుఆ అమరుడిని చేసెను. ఈ ఖుబైబ్ (రజి)గారే బంధించి చంపేవారు చివరికి రెండు రకాతులైన నమాజ్ సల్పాలి అనే విధానాన్ని ప్రారంభించిరి.

అల్లాహ్ తాలా ఆసిమ్ బిన్ సాబిత్ (రజి) దుఆను వారు మీరమరణం పొందిన రోజునే స్వీకరించెను. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ నుండి జ్ఞానంను పొంది తమ అనుచరులకు తెల్పిరి. ఈ విషయమును ఇంతకు ముందే ప్రస్తావించడం జరిగింది. మొత్తానికి ఆ బృంధ నాయకుడైన ఆసిమ్ బిన్ సాబిత్ (రజి) దుఆను స్వీకరించి ఆ విషయాన్ని నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహ్ తాలా అందించెను. వారిలో హజ్రత్ ఖుబైబ్ (రజి)ను కూడ ఉండిరి. ఆ తరువాత నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆ అనుచరులకు ఏం జరిగిందో ఆ విషయాన్ని, ఆ కష్టాన్ని ఇతర అనుచరులకు తెలియపర్చిరి. ఆసిమ్ (రజి) మృతి చెందినారనే విషయాన్ని మక్కాలోని ఖురైష్‌లలో కొందరికి తెలియగా వారు ఆసిమ్ మరణించిన విషయాన్ని బలపర్చుటకు వారి శరీరంలోని ఏదేని ఒక భాగమును తీసుకరమ్మని కోరిరి. ఆసిమ్ (రజి) బదర్ యుద్ధములో ఖురైష్‌ల పెద్ద పెద్ద నాయకులను హతమార్చిరి. అందు వలన అల్లాహ్ తాలా వారి శరీరం కనబడకుండా ఉండుటకు పక్షుల గుంపును పంపెను. ఆ గుంపు వలన వారి శరీరము కప్పబడెను. అలా వారి శరీరాన్ని అవిశ్వాసుల ప్రతినిధులు గుర్తించలేక పోయారు, పైగా ఏమి చేయలేక పోయారు. అల్లాహ్ తాలా ఆసిమ్ (రజి) పార్థివ దేహాన్ని కాపడెను. వారు ఎలాంటి దుష్కార్యములు చేయలేక పోయిరి.

(సహి బుఖారి కితాబుల్ మఘాజి, హదీస్ 4086-4087)

హజ్రత్ ఖుబైబ్ (రజి) ను అమరుడిని చేయునప్పుడు వారు ఈ విధముగా దుఆ చేసిరి. ఓ అల్లాహ్! నీ ప్రవక్త వరకు నా సలాంను చేర్చుటకు నా వద్ద ఎలాంటి సాధనము లేదు. కావున నీవే స్వయముగా నా తరుపున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంలు అందించుము. ఆ తరువాత హజ్రత్ ఖుబైబ్ (రజి)ను బలి ఇచ్చుటకు బలి పీఠంపై కూర్చొబెట్టి నప్పుడు మరల ఈ దుఆ చేసిరి. అల్లాహుమ్మా అహసిహిం అదదన్ వక్తులుహుం బదదన్ అనగా ఓ అల్లాహ్! వీరిని లెక్కబెట్టుము. వారిలో ప్రతి ఒక్కరిని పట్టుకొని హతమార్చుము. అని దుఆ చేసెను. ఈ దుఆ విన్న వారిలో ఒకరు వెంటనే నేలపై పడుకొనెను. మరల ఇట్లనిరి. హజ్రత్ ఖుబైబ్ (రజి)ను అమరుడిని చేసి ఒక సంవత్సరము కాక ముందే ఆ నేల మీద పడుకున్న వ్యక్తి కాకుండ మిగిలిన వారందరు ప్రాణాలతో మిగలలేదు. హజ్రత్ ఖుబైబ్ (రజి)ను బలీ తీసుకున్న వారిలో ఎవ్వరు మిగలలేదు. అందరు మరణించిరి. హజ్రత్ ముఆవియా (రజి) బిన్ అబూ సుఫ్యాన్ ఇట్లు ఉల్లేఖించిరి. నేను నా తండ్రితో పాటు అక్కడే నిలబడి యున్నాను. నా తండ్రి హజ్రత్ ఖుబైబ్ (రజి) దుఆ వినగానే నన్ను నేలపై పడుకోబెట్టుటకు ప్రయత్నించెను. ఇతరులుకూడ ఉండవచ్చును. అది మొదటి కథనము. ఇది రెండవ కథనము. ఉర్వా ఇలా ఉల్లేఖించిరి. ఆ సమయంలో అవిశ్వాసులలో అబూ ఇహాబ్, అఖ్నస్ బిన్ షురైఖ్, ఉబైదహ్ బిన్ హకీమ్, ఉమయ్య బిన్ ఉత్బా మొ॥వారు అక్కడ గలరు. మరల ఇట్లు ఉల్లేఖించిరి. జిబ్రాయీల్ అలైహిస్సలాం నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఆ ఘటనను గూర్చి నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు చెప్పిరి. ఆ తరువాత నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడున్న అనుచరులకు ఆ ఘటణను గూర్చి తెల్పిరి. అనుచరులు ఇట్లనిరి. ఆ రోజు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మా మధ్యలో కూర్చొని ఉండిరి. సమావేశం జరుగుతున్నందున అందరు అక్కడే కూర్చొని ఉన్నారు. హుజూర్ (స) ఇట్లనిరి. వ అలైక అస్సలాము యా ఖుబైబ్. అనగా ఓ ఖుబైబ్ నీపై దేవుని శుభములు. అని సమాధానమిచ్చి, ఖురైష్‌లు వారిని హతమార్చిరి అని బాధపడిరి. (ఫతహ్ ఉల్ బారి, షరహ్ బుఖారి భాగం 7, పుట 488, హదీస్ 4086)

మరల హుజూర్ (స) ఇట్లనిరి. అల్లాహ్ తాలా నీ సలాంను చేర్చుటకు ఏర్పాట్లు చేసెను. ఈ వాఖ్యము షరహ్ బుఖారిలో లిఖించబడింది.

హజ్రత్ ఖుబైబ్ (రజి)ను అమరుడిని చేయునప్పుడు అవిశ్వాసులు వారి ముఖమును ఖిబ్లా వైపు కాకుండా మరోవైపు పెట్టిరి. కాని తరువాత ఆ అవిశ్వాసులు హజ్రత్ ఖుబైబ్ మొండెమును చూడగా అది ఖిబ్లావైపు ఉండెను. వారు పదే పదే హజ్రత్ ఖుబైబ్ (రజి) ముఖమును మరోవైపు త్రిప్పుటకు ప్రయత్నించేవారు. కాని వారు ఆ ప్రయత్నంలో సఫలీకృతు లయ్యేవారు కాదు. చివరికి వారందరు హజ్రత్ ఖుబైబ్ (రజి) ముఖమును ఖిబ్లా వైపే వదిలి పెట్టిరి. (అల్ అసాబ ఫిత్తమీజి, సంపుటి 2, పుట 227, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2005)

మరొక కథనములో ఈ విధముగా గలదు. ఖురైష్‌లు హజ్రత్ ఖుబైబ్ (రజి)ను ఒక చెట్టు కొమ్మకు బంధించిరి. ఆ తరువాత వారిని బల్లేములతో పొడిచి పొడిచి హింసించిరి. ఫలితముగా వారు ఆ గాయాలతో మృతి చెందిరి. ఆ గుంపులో సయీద్ బిన్ ఆమిర్ అనే వ్యక్తి కూడ ఉన్నాడు. ఈ వ్యక్తి తరువాత ఇస్లాంను స్వీకరించెను. హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ కాలం వరకు వారికి ఎప్పుడు హజ్రత్ ఖుబైబ్ (రజి) మరణ ఘటన గుర్తొంచిన వారు వెంటనే మూర్ఛపడి పోయేవారు. హజ్రత్ ఖుబైబ్ (రజి)పై దౌర్జన్యం చేసినవారిలో వీరు కూడ ఒకరు, కాని తరువాత కాలంలో వారు ఇస్లాంను స్వీకరించిరి. (సీతర్ ఖాతమున్నబీయ్యాన్ పుట 515-516)

వీరిని గూర్చిన మరి కొన్ని కథనాలు గలవు. వీటిని తరువాత జుమా ఖుత్బాలో ప్రస్తావించెదను.

ఇప్పుడు నేను ఒక ప్రకటన చేయుచున్నాను. తారిఖే అహ్మదియ్యత్ శాఖ వారు ఒక నూతన వెబ్ సైట్‌ను ప్రారంభించారు. ఆ వెబ్‌సైట్ ఉర్దు మరియు ఆంగ్ల భాషలలో అందుబాటులో గలదు. ఆ వెబ్‌సైట్‌లో తారీఖే అహ్మదియ్యత్ మరియు చరిత్రకు సంబంధించిన అనేక జమాఅత్ ప్రచురించిన పుస్తకాలు గలవు. వాటిని అందులో అందుబాటులో ఉంచడం జరుగుతుంది. ఉదా॥ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, అహ్మదియ్య ఖలీఫాలు, అస్‌హాబే అహ్మదీయ్యత్, షుహదాయే అహ్మదియ్యత్, దర్వేషానే ఖాదియాన్, ముబల్లిఘీనే సిల్‌సిలా, ఇతర ప్రధానమైన వారిని గూర్చిన పుస్తకాలు, వ్యాస్యాలు, ప్రయోగాలు, గుర్తింపు చిత్రాలు, అహ్మదియ్య చరిత్రకు చెందిన వివిధ సంపుటులు ఇప్పటి వరకు ముద్రించిన వన్నీ, ఉపశాఖలకు చెందినవి, ఇతర దేశాలు, నగరాలకు చెందిన జమాఅత్ చరిత్రలు, జమాఅత్ పండితుల వ్యాసాలు, మరి కొన్ని శుభప్రదమైన ఫోటోలు, వార్త పత్రికలు, మాస సంచికలు మొ॥నవి అన్ని అందులో అందుబాటులో గలవు. వాస్తవ కథనాలు, సర్వే చేయించిన విషయాలు కూడ అందులో గలవు. జమాఅత్ కార్యక్రమాలు, జమాఅత్ మిషన్ హౌజ్‌లు, మస్జిద్‌లు, కేంద్రీయ కార్యక్రమాలు, విద్య సంస్థలు, ఆసుపత్రులు , డిస్పేన్సరీలు, విశ్రాంతి భవనాలకు చెందిన ఫోటోలు, వాటికి చెందిన పరిచయాలు అన్ని అందులో పెట్టడం జరిగింది. యూటూబ్‌కు చెందిన ఒక వీడియో చానల్ ద్వారా ఎం.టి.ఏ ద్వారా కొన్ని విలువైన డాక్యూమెంటరీలు కూడ అందించడం జరుగుతుంది. ఈ వెబ్‌సైట్‌లో జమాఅత్ అహ్మదియ్య ప్రారంభము నుండి ఇప్పటి వరకు చెందిన చారిత్రక విషయాలను కూడ అందుబాటులో పెట్టడం జరిగింది. ఇన్షా అల్లాహ్ జుమా నమాజ్ తరువాత ఈ వెబ్‌సైట్‌ను నేను ప్రారంభించెదను.

బాధకరమైన విషయమేమనగా మన మిష్నరిగారు సఫిఉర్రహ్మాన్ ఖుర్షీద్ గారు ఆఫ్రికా మరియు ఇతర ప్రాంతాలలో ముబల్లిఘ్‌గా పని చేసిన వారు, నుస్రత్ ఆర్ట్ ప్రెస్‌కు మేనేజర్‌గా పని చేసిన వారు వీరి తండ్రిగారు హకీం హఫీజుర్రహ్మాన్ సన్నూరి గారు 16 సెప్టెంబర్‌కు 75 సంవత్సరాల వయస్సులో గుండె ఆగిపోవడం వలన మృతి చెందిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి అనుచరుల గూర్చి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి అల్లాహ్ తాలా అనుహు తెల్పిన పలు సంఘటణలను నేను ఇప్పుడు ప్రసావించుదును.

తజ్‌కిరా గ్రంధములో 9 ఫిబ్రవరి 1908 వ తేదిన ఒక దైవ వాణి వ్రాసియున్నది. ఆ రోజే 8 దైవవాణులు అవతరించినవి. అందులో ఒకటి "లా తక్తులూ జైనబ్" గలదు. (తజ్‌కిరా పుట635, నాల్గవ ఎడిషన్, 2004 సం॥)

దీని నేపధ్యంలో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజిఅల్లాహు తాలా అనుహు ఇట్లు వివరించిరి. క్రీ॥ శ॥ 1908 ఆరంభములో స్వర్గీయ హాఫిజ్ అహ్మదుల్లా ఖాన్ గారి ఇద్దరు కుమార్తెల వివాహం కుదిరినది. వారిలో పెద్ద కూతురు పేరు జైనబ్, చిన్న కూతురు పేరు కుల్సూమ్. జైనబ్‌ను వివాహమాడుటకు మరికొందరు కూడ ముందుకు వచ్చిరి. (అందులో ఒక సంబంధము షేక్ అబ్దుర్రహ్మాన్ నుండి కూడ వచ్చినది.) జైనబ్ వివాహము వారితో జరపకూడదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తలచిరి, కాని తమ అలవాటు ప్రకారం కొన్ని విషయాలలో అంతగా ఒత్తిడి చేసెవారు కాదు. అందుకే ఈ విషయంపై కూడ ఒత్తిడి చేయలేదు. ఆ రోజులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు "లా తక్తులూ జైనబ్" అనగా జైనబ్ ను హతమార్చవద్దని దైవ వాణి అందినది. స్వర్గీయ హాఫిజ్ అహ్మదుల్లా ఖాన్ గారు రెండవ వ్యక్తిని ఏదో కారణంచే ఇష్టపడలేదు. ఇక్కడ వివాహం జరుపకూడదను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సలహా సముచిం కాదు , మిస్రి గారితో వివాహం చేయవలెనని దైవవాణి భావమని వారు భావించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సలహాను దైవవాణి రద్దు చేసినదని ఊహించిరి. ( " లా తక్తులూ జైనబ్" అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఏ సలహానైతే ఇచ్చినారో అది అల్లాహ్‌కు నచ్చలేదు. పైగా అందుకు భిన్నంగా ఉన్న రెండవ సంబంధమును అల్లాహ్ ఇష్టపడెను అని అర్థం చేసుకొనిరి. ఏమైప్పటికి హాఫిజ్ గారు తమ కూతురు వివాహం మిస్రి గారితోనే జరిపించిరి.) ఈ దైవవాణి 9 ఫిబ్రవరి 1908 వ తేదిన అందినది. 17 ఫిబ్రవరి 1908 తేదిన జైనబ్ వివాహం మిస్రి గారితో జరిగినది. (హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఇట్లు తెల్పిరి:) ఈ తేది నాకు ఎలా గుర్తున్నదనగా ఇదే తేదిన మరో రెండు వివాహాలు జరిగినవి. అదే రోజు అనగా 17 తేదిన మా సోదరి ముభారక భేగం వివాహం కూడ జరిగినది. మెత్తంనకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సలహాను పాటించుము, మిస్రి గారితో జైనబ్ వివాహం జరిపించకుము. ఒకవేళ మిస్రి గారితో వివాహం జరిగినచో ఈ వివాహం అతనిని మార్గ భ్రష్టున్ని చేయును, లేదా అతని నాశనంనకు మూలం అగునని అల్లాహ్ తాలా తన అభీష్టమును తెల్పెను. (నాశనంనకు దారి తీయును, లేదా మరణంనకు మూలమగును). అందువలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మిస్రి గారితో జైనబ్ వివాహం జరుగుతుందని ఊహించనే లేదు. కాని ఇంతలోనే జైనబ్ తండ్రి తప్పుగా అర్థం చేసుకొనిరి. వాస్తవానికి ఆ వ్యక్తి ద్వారా చాలా పెద్ద ఉపద్రవము ఏర్పడునని (ఎందుకనగా తదపరి కాలంలో మిస్రి గారితో చాలా పెద్ద ఉపద్రవం ఏర్పడినది. ) కావున అతనితో జైనబ్ వివాహం జరిపించకుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సలహాను పాటించుము అని అల్లాహ్ తాలా తన అభీష్టమును తెలియపర్చెను. హాఫిజ్ అహ్మదుల్లా ఖాన్ గారికి ఇదే సలహా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇచ్చినట్లు సాక్ష్యములు కూడ గలవు. తదుపరి కాలంలో మిస్రి గారు జమాఅత్ ను వీడిపోయినప్పుడు ఫీర్ మన్జూర్ ముహమ్మద్ గారు నాకు ఇట్లు వ్రాసి పంపిరి. షేక్ అబ్దుర్రహ్మాన్ గారితో వివాహం చేయకూడదని హాఫిజ్ అహ్మదుల్లా ఖాన్ గారితో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చెప్పిరి. కాని హాఫిజ్ గారు ఈ విషయంను వినక వారితోనే వివాహం జరిపినప్పుడు నాకు చాలా కోపము వచ్చెను. దాంతో నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సన్నిదిలో హాజిరై, హుజూర్ దైవ అవతారులు. అవతారులు ఒక విషయం చెప్పినప్పుడు అనుచరులు పాటించవలెనని దైవ ఆదేశము గలదని , కాని హాఫిజ్ అహ్మదుల్లా గారు హుజూర్ గారి పట్ల అవిధేయత వహించిరని విన్నవించుకొంటిని. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మీరు చెప్పిన విషయం సబబే. కాని నేను ఇటువంటి విషయములలో జోక్యం చేసుకోలేను అని తెల్పిరి.( హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి) ఎప్పుడైతే నాకు ఈ లేఖనం అందినదో ఆ సమయంలో ఈ లేఖనం గూర్చి నాలో ఎలాంటి అనుమానం లేకున్నను ఆ లేఖనం ఒక్కటే గలదని, మరేదైన లేఖనం లభించినచో బాగుండునని బాధ కల్గినది. ( మిస్రి గారు జమాఅత్‌ను వీడటం, తదుపరి పెద్ద ఉపద్రవం ఉద్భవించడం వెనుక గల రహస్యం వలన ఏదైన గట్టి ఆధారం లభించినచో బాగుండునని హ్మరజత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారి ఆశించిరి. మెత్తమునకు జరిగినది ఇలా వివరించిరి.) దేవుడు చేసినదేమనగా: రెండవ రోజే మున్షి ఖుద్రతుల్లాహ్ గారి నుండి నాకు ఒక లేఖ అందినది. అందులో వారు ఇలా వ్రాసిరి: 1915వ సం॥లో నేను ఖాదియాన్‌కు వచ్చినప్పుడు ఏ మిత్రునితోనైన ఖుర్ఆన్ నేర్చుకుంటే బాగుండు ననిపించినది. అందువలన నేను హాఫిజ్ అహ్మదుల్లా గారి వద్ద ఖుర్ఆన్ నేర్చుకొవడం ప్రారంభించితిని. ఒకరోజు మాటల సందర్భములో వారు నాతో ఇలా అనిరి: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నా కుమార్తె జైనబ్ వివాహం మరెవరితోనైన జరిపించమని నాకు సలహా నిచ్చిరి, కాని ఆ రోజులలోనే తమరిపై "లా తక్తులూ జైనబ్" అనే దైవవాణి అవతరించినది. అందువలన నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సలహా సరైనది కాదని పొరపాటున భావించిన నేను షేక్ మిస్రి గారితోనే జైనబ్ వివాహం జరిపించితిని. కాని ఇప్పుడు షేక్ మిస్రి గారు నన్ను చాలా ఇబ్బందులకు గురి చేయుచున్నాడు. (ఇది స్వయంగా హాఫీజ్ అహ్మదుల్లా గారే చెప్పిరి) అంతేగాక అతను నాకు పెద్ద,పెద్ద కషాట్లలను తెచ్చిపెడుతున్నాడు. ఇదియంతయు నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సలహాను పాటించకపోవడం వలన లభిస్తున్న ప్రతిఫలము. మరల హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అనుహ్ ఇలా తెల్పిరి: నాకు కూడ గుర్తున్న సంఘటన ఏమనగా: ఒక సారి హజ్రత్ ఖలీఫా అవ్వల్ (ర.అ) కాలంలో షేక్ మిస్రి గారు తమ మామ గారిని వీధిలో కొట్టిరి . అందుకు హజ్రత్ ఖలీఫా అవ్వల్ (ర.అ) చాలా రోజుల వరకు మిస్రి గారిలో కోపమతో ఉండిరి. నేను చాలా రోజులు వారితో విన్నవించి క్షమింపజేసితిని. అందుకే ఈ దైవవాణి యెక్క అర్థం ఏమనగా మీరు జైనబ్ వివాహం షేక్ మిస్రి గారితో చేయకూడదని, లేనిచో ఆమే విశ్వాసం కూడ వృధా అగును అని ఈ దైవవాణి భావం ఉండేను. ఈ వివాహం వలన ఆమే విశ్వాసం కూడ వృధా అయినదని తరువాత జరిగిన సంఘటనల ద్వారా ఋజువు అయినది.

(సేకరణ: మిస్రి గారు ఖిలాఫత్ నుండి దూరమైన విషయం గూర్చిన ఉపన్యాసము-అన్వారుల్ ఉలూమ్, సంపుటి14, పుట 579-581)

హుజూరే అన్వర్ ఇట్లనిరి. మిస్రి గారి గూర్చి చాలా మందికి తెలియనందున కొంత వివరణ ఇచ్చెదను. ఇది అహ్మదియ్య చరిత్రకు చెందిన అంశం కావున నేను కొద్దిగా వివరించెదను. షేక్ అబ్దుర్రహ్మాన్

## ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు
SUFI AHMAD Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

మిస్రి గారు హజ్రత్ మసీహ్& మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిరి. విధ్యావంతులు. హజ్రత్ ముస్లిహ్ మూవూద్ రజియల్లాహ్ తాలా అనుహు మరియు చౌద్రి నస్రుల్లాహ్ ఖాన్ గారు ఖర్చులు ఇచ్చి ఈజిప్టు పంపిరి. వారు ఈజిప్టు వెళ్ళగా కొంత ప్రయోజనం కూడ కల్గినది. మిసర్ పోయినందుకు మిస్రి అనబడిరి.

(సేకరణ:మిస్రి గారు ఖిలాఫత్ నుండి దూరమైన విషయం గూర్చిన ఉపన్యాసము–అన్వారుల్ ఉలూమ్, సంపుటి14, పుట 579)

తరువాత ఒకప్పుడు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అనుహు గారిని వారు విభేధించిరి. ఈ విభేధము వలన వారికి వ్యతిరేకంగా చాలా మాట్లడిరి. జమాఅత్ లో ఉపద్రవం సృష్టించుటకు ప్రయత్నించిరి. కాని అల్లాహ్ తాలా జమాఅత్ ను రక్షించెను. వారి స్థితి ఏమిటో జమాఅతీం లోని పలు సభ్యులకు వ్యక్తిగతంగా, సత్యస్వప్నం ద్వారా కూడ అల్లాహ్ తాలా తెల్పెను. జమాఅత్‌లో మిస్రి గారికి ఎంత గౌరవం ఉండెనో దానిని ఇట్లు అంచన వేయవచ్చును హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజిఅల్లాహ్ తాలా స్వయంగా ఇట్లనిరి. ఆఫ్రికా నుండి ఒక మిత్రుడు నాకు ఇట్లు ఉత్తరం వ్రాసెను. మిస్రి గారు జమాఅత్ నుండి విడిపోయినందుకు నాకు భయము కల్గుచున్నది . ఇంత గొప్పవ్యక్తి విశ్వాసము వృధా అయినప్పుడు మా విశ్వాసం ఏ స్థాయి కల్గినది. వారికి నేను ఇట్లు సమాధానం ఇచ్చితిని ఎవరు గొప్ప అని నిర్ణయించేది అల్లాహ్ తాలా. మీరు గొప్పగా భావించె వారిని అల్లాహ్ తాలా జమాఅత్ నుండి దూరం చేసి, మిమ్ములను జమాఅత్ లో ఉంచినప్పుడు వారు గొప్ప కాదు. మీరే గొప్పవారు. మిస్రి గారు జమాఅత్ లో ఉన్నంత వరకు చాలా గొప్పగా భావించ బడే వారు కాని, నేడు వారేస్థాయిని కల్గిలేరు.

(సేకరణ:మిస్రి గారు ఖిలాఫత్ నుండి దూరమైన విషయం గూర్చిన ఉపన్యాసము–అన్వారుల్ ఉలూమ్, సంపుటి14, పుట 564)

ఏది ఏమైనప్పటికి మిస్రిగారు జమాఅత్‌లో ఉన్నంత వరకే ఉన్నతమైన వ్యక్తిగా గుర్తించబడెవారు, నేడు వారిని చూసినచో వారిని లెక్క చేయువారు ఎవరు లేరు. ఆ విభేదముల తదుపరి లేదా జమాఅత్ వీడిన తరువాత స్వయంగా మిస్రిగారు లాతక్తులు జైనబ్ అనే దైవవాణిని వివరించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి నా వివాహ విషయంలో దైవవాణి అందినది. దాని యొక్కముఖ్యోద్దేశం కూడ నేనే అని తన గొప్పతనంను తానే చాటుకోవడానికి ప్రయత్నించాడు. కాని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఆ దైవవాణితో ఇతర దైవవాణిలను సమకూర్చి ఎపుడైతే దాని వాస్తవమును తెల్పినాడో మరియు జమాఅత్ సభ్యులలో అనేకులు ఆ వాస్తవాన్ని ప్రచారం చేయసాగిరో మిస్రిగారు స్వయంగా నా శ్రీమతి అయిన జైనాబ్‌ను ఈ విషయములో ఎందుకు లాగుచున్నారు అని ప్రశ్నించడం మొదలు పెట్టాడు. వాస్తవానికి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఆ దైవవాణి వాస్తవాన్ని తెలుపుటకు గల కారణం కేవలం ఆదైవ వాణి ఎలా పూర్తి అయినదో నిరూపించడమే ప్రధాన లక్ష్యం.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి – “ఇప్పుడు చూడండి ఇది ఎంత గొప్ప భవిష్యవాణియో, దినిని గూర్చి మిస్రిగారు స్వయంగా మనకు ఆసక్తి కల్గించెను. గమనించవలసిన విషయం ఏమిటనగా అతని శ్రీమతికి ఇలాంటి ఒక దైవవాణి ఉన్నదని గుర్తున్నది నా తండ్రి ఆ దైవవాణిని నాకు సంబంధించినది గానే భావించాడని మిస్రిగారి శ్రీమతియె స్వయంగా పేర్కొన్నది. అందుకొరకే ఆవిడ ఆలోచనలు ఆదైవవాణి వైపు మళ్ళినవి. అదే విధముగా మిస్రీగారిఆలోచనలు కూడ ఆ దైవవాణి వైపుకు మళ్ళినవి. సుమారుగా ఈ విషయం మనతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చెది. వీరి వలనే తొందరగా బహిర్గతమైనదని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) వ్యక్తపరిచిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు వారి వ్యవహారమును “మేక స్వయంగా కత్తిని తెచ్చినట్లు గలదు” అని సామెత రూపంలో వివరించిరి. చెప్పుకొదగిన విషయం ఏమిటనగా ఒక వ్యక్తి మేకను హలాల్ చేయడం కొరకు కత్తిని శుభ్రపరచి ఎక్కడో పెట్టి మరిచిపోయాడటా ఆపై పిల్లలు ఆటలు ఆడుచు ఆ కత్తిపై మట్టి పోయగా ఆ కత్తి దొరకలేదట. తన చర్యకు ఆశ్చర్యపోతు ప్రక్కకు నిలబడి కత్తి కోసం ఆలోచించసాగెనటా. ఈ విషయం తెలిసిన మేక సంతోషంతో తన కాళితో మట్టిని వెదజల్లడం ప్రారంభించెనటా, కొద్ది సెపటికే ఆ మట్టి తోలగిపోవడంతోనే పదునైన కత్తి కనిపించినదట, ఆ వ్యక్తి ఆ కత్తిని తీసుకొని వెంటనే మేకను హలాల్ చేయడం జరిగినదటా. అందువలనె ఆనాటినుండి నేటివరకు అరబ్ దేశంలో ఈ సామేత ప్రాముఖ్యతను సంతరించుకొన్నదటా. అందు మూలంగానే ఏ వ్యక్తైన్న స్వయంగా తన నశమను తనె కొని తెచుకొన్నచో అతనిని గూర్చి మేక స్వయంగా కత్తిని తెచ్చినట్లు అనే సామేతను చెప్పుకోవడం జరుగుతుందటా.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఈ ఘటన ద్వారా మరో ఫలితము వెలకితీయడం జరిగినది. ఆ ఫలితము అందరు స్వీకరించదగినదే. అది ఏమనగా ఒకవేళ హాఫీజ్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సలహాను పాటించి అతని కూతురు వివాహం మిస్రి గారతో జరిపించనిచో హాఫిస్ గారి విశ్వాసం కూడ వృదా అయ్యోది కాదు. కావున ఎల్లప్పుడు అవతారుల సలహాను విశ్వాసులు తూచ తప్పక పాటించవలెను. మరియు వాటిని అర్థం చేసుకోనలెయును. స్వంత అభిప్రాయాలకు ప్రమోయం కల్పించకుండ అక్షరం తప్పకుండా పాటించినచో విశ్వాసం ఏనాడు వృదాకాదు.

హజ్రత్ ముస్లిహ్ మౌవుద్ (ర.అ) మరో సంఘటన ప్రస్థావించుతు ఈ విధంగా తెల్పెను, మౌల్వి ముహమ్మద్ అహ్సన్ గారి చాలా తోందర స్వభావం గల వ్యక్తులు ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు బసర్వావైపు కాలినడక కోసం వెళ్ళుచు (మధ్య మార్గంలో) మానవుని వాక్యములలో, దేవుని వాక్యములలో చాలా వ్యత్యాసం ఉండును అనిరి. ఆపై తమపై అవతరించిన ఒక దైవవాణిని వినిపించి ఇది ఒక దైవవాణి ఇందుకు భిన్నంగా హరిరీ యొక్క కావ్యములు కూడ గలవు. ఈ రెండింటి వ్యత్యాసాలను గమనించండి అని సూచించిరి. (వ్రాసేవారు ఇలా వ్రాసిరి). మౌల్వి ముహమ్మద్ అహ్సన్‌గారు పూర్తిగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మాటను శ్రద్ధగా వినకుండానే దైవవాణి అని హరీరీ కావ్యముగా భవించి ఈ కావ్యములో సరైన భావంలేదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంగారితో విన్నవించిరి. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆశ్చర్యంతో ఇది దైవవాణి అని తెల్పగా వెంటనే సుభహానల్లా! ఈ కావ్యము ఎంతో మధురమైనదిగా ఉన్నదనిరి. (సేకరణ అల్‌ఫజల్ 30 మే 1959 పుట4,సంచిక 127 సంపుటి 48/బి)

అందువలనే ఏవిషయంలోనైనా, ఏదైన నిర్ణయం తీసుకోదలచినచో తొందర పడకూడదు. నేడు ప్రపంచపు నలు మూలలో గల దేశములన్నియు హజ్రత్ మసీహ్ మౌవూద్‌ను గుర్చి చర్చించుకొనుచున్న విషయమును గుర్తు చేస్తు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు ఒక సంఘటనను తెల్పిరి. ఒకసారి ఒక సిక్కు వ్యక్తి తన వద్దకు వచ్చి మీ పెదనాన్న మిర్జా గలాం ఖాదిర్‌గారు అత్యున్నతమైన కొలవులో ఉన్నందువలన చాలా ప్రసిద్ది గాంచిరి. కాని మీ తండ్రిగారైన మిర్జా గులాం అహ్మద్ గారితో ఎవరికి పరిచయం లేనందు వలన వారని ఎవరు గుర్తించెవారు కారు ఒకసారి మా నాన్నగారు మీ తాతగారైన మిర్జా గులాం ముర్తజా గారిని కలిసినప్పుడు. మీకు మరో

ప్రొ|| ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హెూటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

SEELIN TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 24 OCT 2019 Issue No. 43

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

కుమారుడు ఉన్నాడని తెలిసినది, అతను ఎక్కడ ఉన్నాడు అని ప్రశ్నించగా మీతాతగారు. అతడు రోజు అంతయు మస్జిద్‌లోనే గడుపుతాడు. ఖుర్‌ఆన్ పఠనము చేస్తూ ఉంటాడు, అతడు ఎలా తన జీవనం కొనసాగిస్తాడో అనే దిగులు రోజు రోజుకు నాలో పెరుగుచున్నది. అతను ఏదైన ఉద్యోగం చేస్తుంటే చూడలనే కోరిక నాలో ఉన్నది. అందుకే నేను అతను కొరకు ఏదైన ఉద్యోగంను చూసినచో అతను నిరాకరించడం జరుగుచున్నది. కావున మీరు అతని వద్దకు వెళ్ళి జీవనోపాధిని గూర్చి ఆలోచించమని చెప్పండి అని మా నానగారితో ప్రాధేయపడిరి. అందుకు మా నాన్నగారు మీ తాతగారి ఆవేధనను మీ తండ్రిగారికి విన్నవించగా మీ తండ్రిగారు మానాన్నగారితో వారు అనవసరంగా నా గూర్చి ఆవేధన చెందుతున్నారు. ఎవరికొరకు నేను ఈ ప్రపంచ ఉద్యోగాలు చేయాలి. ఎవరికొలువులోనైతే నేను చేరదల్చుకున్నానో అతని కొలవులో చేరినాను. నాకు ఈ ప్రపంచ ఉద్యోగాలతో సంబంధము లేదని మీరు మా తండ్రిగారితో (అనగా గులాం ముర్తజా గారితో) చెప్పండి అని సమాధనం ఇచ్చిరి. (హ్జ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) మరల తెలుపుచూ) ఆ సమాధనం ఆ సిక్కు వ్యక్తిపై ఎంతటి ప్రభావం చూపినదనగా ఆ వ్యక్తి ఎనాడు నన్ను కలసిన, హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సల్లాం గారి ప్రస్తావన వచ్చిన ఆ వ్యక్తి కంటిలో కన్నీరు వచ్చేది. (మరల ఆ వ్యక్తిని గూర్చి వివరిస్తు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ (ర.అ) ఇలా తెల్పిరి) ఒక రోజు మసీద్ ముబారక్‌లో నా వద్దకు ఆ వ్యక్తి వచ్చి ఎక్కి ఎక్కి ఏడ్వసాగిరి. ఏమి జరిగినదని నేను ప్రశ్నించగా అతను ఈ రోజు నాపై చాలా దౌర్జన్యం జరిగినది. ఈ రోజు నేను బహిష్తి ముఖ్‌బరాకు వెళ్ళి మిర్జాగారి సమాది వద్ద సాష్టంగం చెయుచుండగా ఒక అహ్మదీ నన్ను అడ్డుకొనెను. వాస్తవానికి అతని ధర్మం వేరు. నా ధర్మం వేరు. ఒక వేళ అహ్మది సమాదుల వద్ద సాష్టాంగం చేయదలచుకొనిచో చేయకండి. మేము సిక్కులము, మేము సాష్టాంగం చేస్తుంటాము. అలాంటప్పుడు ఆ అహ్మది నన్ను ఎందుకు అడ్డుకున్నాడు. ఈ సంఘటణ వివరిస్తూ హ్జ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) ఒక వినూత్నమైన సత్యాన్ని తెల్పిరి అది ఏమనగా హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒంటరిగా ఆరాధనలు చేసేవారు. వారిని గూర్చి తెలిసిన వారందరిపై వారి ఆరధానల ప్రభావం అధికంగా పడేది. అందువలనే వారు ముస్లిమేతరులైన కూడ హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమ పదించిన తరువాత వారి సమాదిని సందర్శించుటకు వచ్చేవారు.

హ్జ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) మరో సంఘటణను వివరిస్తూ ఇలా తెల్పసాగిరి: మౌల్వి ముహమ్మద్ హుస్సెన్ బటాల్విగారు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంగారి మిత్రుడు. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వాగ్దానం చేసిన తదుపరి బటాల్వి గారునేనే ఈ వ్యక్తికి కీర్తి ప్రతిష్ఠలు కల్పించినాను, ఇప్పుడు నేనే ఇతని కీర్తి ప్రతిష్ఠలను తగ్గించేదనని చెప్పుకొనేడి వాడు. కాని అల్లాహ్‌తాలా మౌల్వి ముహమ్మద్ హుస్సెన్ నామరూపాలు లేకుండ చేసినాడు. అందుకు భిన్నంగా హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి నామమును ప్రపంచంలో వ్యాపింపజేసాడు. హ్జ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) ఆ సంఘటణను కొనసాగించుచు మరల ఇలా తెల్పెను. మౌల్వి ముహమ్మద్ హుస్సెను గారి ఒక కుమారుడు ఆర్యధర్మమును స్వీకరించెను. ఆ విషయం తెలిసిన వెంటనే హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు అతనిని ఖాదియాన్‌కు పిలిపించి నచ్చజెప్పగా అతను మరల ఇస్లాంను స్వీకరించెను. ఈ విషయంపై మౌల్వి ముహమ్మద్ హుస్సెన్ బటాల్వి హ్జ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారికి కృతజ్ఞతలు తెల్పిరి. మరల హ్జ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారి ఖిలాఫత్‌లో ఉద్భవించిన అంతర్గత, బహిర్గత ఉపద్రవములను గూర్చి ఇలా తెల్పసాగిరి. మరల హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సమయంలో కూడ వ్యతిరేకత ఉన్నప్పటికి జమాఅత్ అభివృద్ధి పథంలో కొనసాగుతు పోయినది. నేడు కూడ అనేక రకాల ఎత్తుగడలను, వ్యతిరేకతలను మనం చూస్తూనే ఉన్నాము. అయిన కూడ అల్లాహ్ అనుగ్రహంతో జమాఅత్ అభివృద్ధి చెందుతూనే ఉంది. జమాఅత్ ముళ్ళపై నడుచుకుంటూ తన స్థిరత్వానికి చేరుకున్నది. అల్లాహ్‌తాలా అనుగ్రహం ఎల్లప్పుడు ఈ జమాఅత్‌తోనే ఉన్నదనుటకు ఈ అంశంమే అతిపెద్ద సాక్ష్యం కాని ఈ భాగ్యాన్ని ఎల్లప్పుటికి స్వంతం చేసుకోవడం కొరకు జమాఅత్ సభ్యులు ఎల్లప్పుడు దుఆలు చేస్తూనే ఉండాలి.

(అల్‌ఫజల్ – 30 మే 1959......)

ఒకవేళ మనము దుఆలను వాటి నిబంధనలతో వేడుకొన్నచో దేవుని భయవలన నేడు గల, మరియు ఇకపై రాగల వ్యతిరేకతలన్నియు వాటంతట అవియే అంతమొందును. ఒక సందర్భంలో హ్జ్రత్ మౌల్వి అబ్దుల్ కరీంగారి (ర.అ) అమోగమైన త్యగాలను ప్రస్తావిస్తు హ్జ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) ఇలా తెల్పిరి. హ్జ్రత్ హకీం నూరోద్దీన్ ప్రథమ ఖలీఫా గారికి అల్లాహ్ తాలా అత్యున్నత అధికారం గల ఉద్యోగమును కల్పించెను. ఆ ఉద్యోగం నుండి పదవి విరమణ పొందడంతో తమ స్వగ్రామంలో ఆ పనిని కొనసాగించెను. అచట వారికి చాలా ఆధరణ లభించినందున అతితొందరలో ప్రసిద్ధిచెందిరి. వారి స్వస్థతలం సర్‌గోదా జిల్లాలోని బెయిరా గ్రామం. ఆ గ్రామంలో పెద్ద పెద్ద భూస్వాములు గలరు. అందులోని అధికులంతా వీరి అనుచరులే. అచట వారి పని ఎంతో బాగా నడిచేది కాని హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని కలుసు కొనుటకు ఖాదియాన్ వచ్చిరి. కొన్ని రోజులు గడిచిన తదుపరి తిరుగు ప్రయాణం కొరకు సిద్ధమవుచుండగా హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ప్రపంచంకొరకు మీరు చాలా చేసినారు, ఇప్పుడు ఇచ్చటికి వచ్చియుండండి అని సలహానిచ్చిరి. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సలహాను ఎంతగొప్పగా పాటించినారనగా ప్రథమ ఖలీఫాగారు వారి గృహ పరికారాలు, సామాగ్రీ తీసుకరావడం కొరకు బెయిరాకు వెళ్ళలేకుండా ఇతరులను పంపించి వారి సామాగ్రిని తెప్పించుకొనిరి. ఆ కాలంలో ఖాదియాన్‌లో ప్రాక్టిసు కొనసాగుతుందనే ఆశ కూడ ఏమాత్రం లేకుండెను. ఇచట ఒక పైసాకూడ ఇచ్చేవారు ఎవ్వరులేకుండిరి. అయినప్పటికి వారు ఎలాంటి ద్రిగ్బాంతి చెందలేదు. అట్టి పరిస్థితులలో కూడ వారికి ఎంతటి ప్రసిద్ధి లభించినదనగా చుట్టు ప్రక్కల గ్రామాలనుండి వైద్యంకొరకు వారి వద్దకు వచ్చేవారు. ఈ విధంగా వారికి ఎంతో కొంత ఆధాయం సమకూరేది. కాని హ్జ్రత్ అబ్దుల్ కరీం గారి త్యగస్ఫూర్తి ఎంతగొప్పదనగా వారికి ఆధాయం సమకూరే అవకాశమే లేకుండెను. ఎక్కడనుండి జీతం వచ్చేదికాదు. ఎవరు ఫీజు చెల్లించెవారుకాదు. ఎవరు పించన్లు ఇచ్చెవారు కాదు. ఏచోటునుండి ఎలాంటి ఆధాయ మార్గం లేకుండెను. అయినప్పటికి వారు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సెక్రటరిగా పని చేసేవారు. (హ్జ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) తన ప్రసంగమును కొనసాగిస్తూ ఇలాతెల్పిరి) నేడు ఎన్ని కార్యలయములైతే పనిచెయుచున్నవో ఆ పనినంతయు ఒక్కడే చేసేవారు. అయినప్పటికి వారి ఖర్చుల కొరకు ఎలాంటి ఆర్థిక సహాయం అందించలేని పరిస్థితి. ఇది కూడ నిర్మానుశ్య ఎడారి ప్రాంతములో తనను త్యాగము చేసుకొను ఉదాహరణ లాంటిదే.

ఇట్టి ఉదాహరణలను మన పూర్వీకులు నెలకొల్పిరి. కావున ధార్మిక సేవ కొరకు ఎవరైతే తమనుతాము అంకితం చేసుకొన్నారో వారు అనుక్షణం ఈ విషయాలను గమనించుతూ వాటిని అనుసరించవలసిన అవసరం ఎంతైన గలదు.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz